

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 5, జనవరి 2025 | 16 పేజీలు


## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు



రాష్ట్ర బీసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

16లో..

# కమ్ముకుంటున్న మంచు



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** ఒకవైపు చలి మరోవైపు మంచు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తుంది. గత రెండు మూడు రోజులుగా చలి తీవ్రత పెరిగింది. దీనికి తోడు మంచు కమ్ముకుంటుంది. ఉదయం 10 గంటల వరకు మంచు ప్రభావం ఉంటుంది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దగ్గరికి వచ్చేంతవరకు వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారులపై వాహనాలపై ప్రయాణించాలంటే వాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మంచు దుప్పటి కప్పుకుంటుంది. ప్రజలు చలికి మంచుకు గజగజ వణుకుతున్నారు. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. పగటిపూట సాధారణ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ క్రమంలో చలి పెరిగి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఉదయం 9 గంటల తర్వాతే బయటికి వెళ్తున్నారు. పనులు చూసుకొని తిరిగి సాయంత్రం 6 గంటల వరకు ఇంటి ముఖం పడుతున్నారు.





- మంచు ప్రభావంతో రాకపోకలకు ఇబ్బంది
- మళ్లీ పెరిగిన చలి
- పడిపోయిన పగటి ఉష్ణోగ్రతలు
- జాగ్రత్తలు తీసుకుంటున్న జనం

2లో..

## నేడు కాలుష్య రహిత బస్సుల ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు




16లో..

- రానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొండ సురేఖ, సీతక్క
- ఏర్పాట్లు చేస్తున్న ఆర్టీసీ అధికారులు

**ప్రభాత వార్త బాలసముద్రం :** గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న కాలుష్య రహిత విద్యుత్ బస్సుల ప్రారంభోత్సవం ఎట్టకేలకు నేడు ప్రారంభం కానున్నాయి అసెంబ్లీ సమావేశాలు మంత్రుల సమయాలు కుదరకపోవడంతో గత కొంతకాలంగా వాయిదా పడుతూ వచ్చాయి ఇప్పటికే వరంగల్ టు డిపో కి మొత్తం 112 బస్సులు రాగా 74 బస్సులకు ఆర్టీవో పర్మిషన్ ఇచ్చినట్లు తెలుస్తుంది. మొదటి విడతగా నేడు 34 బస్సులతో ప్రారంభం కానున్నాయి, మొదటి విడత బస్సులు హైదరాబాద్ రూట్ లో నడపనున్నట్లు తెలుస్తోంది, మిగిలిన బస్సులు రెండు మూడు రోజుల్లో వివిధ రూట్లలో నడపనున్నట్లు తెలుస్తోంది. సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్ప్రెస్ బస్సులను హైదరాబాద్ రూట్ లో నడప నుండగా, నిజామాబాద్, ఖమ్మం, మంగపేట, ఎటునాగారం. కాళేశ్వరం రూటులో ఎక్స్ప్రెస్ బస్సులు మాత్రమే నడప నున్నట్లు తెలుస్తోంది.

16 లో..

## అంగన్‌వాడీ కేంద్రాలతో ఎంతో మేలు



- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- అంగన్‌వాడీ నుండే బాల్యం బలోపేతం
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

మహిళాభివృద్ధికి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు మరియు అంగన్ ప్రీ స్కూలు పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం శనివారం ఐడిఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని పిల్లలకు పరికరాలు మరియు దుస్తులను..

# కమ్ముకుంటున్న మంచు

మొదటిపేజీ తరువాయి

చలికి, మంచుకు వాహనాలను నడపలేని పరిస్థితి నెలకొంది. చాలా ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి ఐదు డిగ్రీ ల సెల్సియస్ వరకు తక్కువగా నమోదవుతున్నాయి. అల్పపీడన ప్రభావము తొలగిపోవడంతో చలి పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. ఈనెల మూడున జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 27.5 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత 17.0 డిగ్రీల సెల్సియస్ నమోదయింది. మంచు కారణంగా వాహన చోదకులు లైట్లు వేసుకొని డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్తున్నారు. మంచు ప్రభావము తొలిగేంతవరకు వాహనాల లైట్లు వేసి డ్రైవింగ్ చేయక తప్పడం లేదు. జాతీయ రహదారిపై ప్రయాణము ఆందోళన కలిగిస్తుంది. జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఎంత మాత్రం జాగ్రత్తగా వాహనాలను నడిపితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది. ఇది ఇలా ఉండగా చలి తీవ్రత పెరిగిన కారణంగా చలి మంటలు వేసుకుంటున్నారు. విద్యుత్ వినియోగం కూడా తగ్గింది. రాత్రి వేళల్లో ఫ్యాన్లు వేసుకోవడం లేదు. కూలర్లు, ఏసీలకు గిరాకీ తగ్గింది. చలి తీవ్రతతో వాటిని పక్కకు పడేవేశారు. పూరి గుడిసెల్లో, రేకుల ఇళ్లల్లో నివసిస్తున్న వారు చలికి తట్టుకోలేకపోతున్నారు. రెండు మూడు దుప్పట్లు కప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. షట్టర్లు, మంకీ క్యాప్ లకు డిమాండ్ పెరిగింది. ప్రతి ఒక్కరూ వాటిని ధరించక తప్పడం లేదు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు చలి తీవ్రతను తట్టుకునేందుకు అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గజ గజ వనికిస్తున్న చలికి వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలతో సమానంగా వృద్ధులను చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ జనవరిలో చలి తీవ్రంగానే ఉంటుంది. మరో రెండు రోజులపాటు ప్రజలు జాగ్రత్తలు తీసుకోక తప్పదు. అంతేకాకుండా జలుబు, దగ్గు, జ్వరాల బారిన పడుతున్నారు. ఒక్కసారిగా వాతావరణం లో మార్పు రావడంతో జలుబు జ్వరం వస్తున్నాయి. దీంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రానున్న మూడు రోజులు చలి ప్రభావము ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంటుందని స్పష్టం చేశారు. ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్ర వైపు శీతల గాలులు వేస్తుండడంతో చలి తీవ్రత పెరుగుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అందుకు అనుగుణంగానే మరో మూడు రోజులు చలి తీవ్రంగా ఉంటుందని సూచించింది. ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. హెల్మెట్స్, కళ్ళ అద్దాలు పెట్టుకొని ద్విచక్ర వాహనాలను నడపటం మంచు పడుతున్న సమయంలో ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. హెల్మెట్ , అద్దాలపై మంచు చుక్కలు పడడంతో రహదారి కనిపించక ఎదురుగా వచ్చే వాహనాలను ది కొట్టుకునే పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనప్పటికీ చలి మంచు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్త వహించక తప్పదు.

## పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా సురేష్

కేసముద్రం, జనవరి 4, ప్రభాతవార్త



కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా జోసెఫ్ సురేష్ ఎన్నికయ్యారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. అధ్యక్షుడితో పాటు కార్యదర్శిగా ఖాతా పిలిప్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. మండలంలోని పాస్టర్లందరు ఈ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీలో ఉపాధ్యక్షుడుగా వల్లందాసు సుధాకర్, సహాయ కార్యదర్శిగా కొండేబోయిన రూబెన్‌పాల్, కోశాధికారిగా జల్లె ఇజ్రాయిల్, ముఖ్య సలహాదారులుగా అప్పల పేతురు, పిల్లి కుమారస్వామి, ఈఎస్ ప్రభుజీవన్, కమిటీ సభ్యులుగా సారంగపాణి, విక్టర్‌పాల్, కాశీనాథ్, మహేందర్, పృథ్వీరాజ్, రత్నం, జకరయ్య, పౌలు,పేతురు, కిరణ్, జోసేఫ్, రాంసింగ్, రమేష్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## కేయు వీసీని కలిసిన బీఎస్పీ నాయకులు



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :

వరంగల్ జిల్లా బీఎస్పీ నాయకులు కేయూ వీసీ కె.ప్రతాప్‌రెడ్డి ని బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ బొల్లంపల్లి సారయ్య వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కె నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్‌కుమార్, జన్ను మనోహర్‌కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. యూనివర్సిటీలో విద్యార్థులకు సౌకర్యాలు అన్ని విధాల వసతులు సమకూర్చాలని కోరారు. ఉపకులపతి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## అంబులెన్స్‌ల ద్వారా నిరంతర సేవలు

### 108 జిల్లా ఇంచార్జి మహేష్

గూడూరు, జనవరి 4, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అత్యవసర అంబులెన్స్ సేవలు నిరంతరంగా కొనసాగుతున్నాయని 108 మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ తెలిపారు. గూడూరులో శనివారం ఆయన 'ప్రభాతవార్త' తో మాట్లాడారు. జిల్లాలో రెండు మండలాల్లో మినహా మిగతా అన్ని మండలాల్లో 108 అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 108 అంబులెన్స్‌లు ఇప్పటి వరకు 12 పని చేస్తుండగా కొత్తగా 7 అంబులెన్స్‌లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. అదేవిధంగా 102 వాహనాలు కూడా జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, వాటి ద్వారా గర్భిణీ స్త్రీలను నెలవారి చెకప్‌లకు ప్రభుత్వ అసుపత్రులకు తరలించడం జరుగుతున్నదన్నారు. డెలివరీల తర్వాత తల్లిబిడ్డలను అదే వాహనంలో ఇళ్లకు కూడా చేరుస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కొత్తగా 108 అంబులెన్స్‌లు గూడూరు, ఇనుగుర్తి, బయ్యారం, గంగారం, సీరోల్, దంతాలపల్లి, నర్సింహులపేట మండలాలకు కేటాయించడం జరిగిందని, పెద్దవంగర, చిన్నగూడూరు మండలాలకు కేటాయింపు జరిగితే జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో 108 అంబులెన్స్ సేవలు ఉంటాయన్నారు. ఈ రెండు మండలాలల్లో 108ల కేటాయింపుకు ప్రతిపాదనలు అంద జేసినట్లు తెలిపారు. గడచిన 9 మాసాల్లో సుమారు 20వేల మంది ఈ అబులెన్స్‌ల సేవలు విని యె . రోడ్డు ప్రమాద ాల్లో గాయ ంపడిన వారిని, గర్భి ణీస్త్రీలను ప్రసవం కొరకు, అత్యవసర వైద్య సేవలు అవస రమున్న పేషంట్లను 108ల ద్వారా సమీప ప్రభుత్వ ఆసు పత్రులకు తరలిస్తూ వారి ప్రాణ రక్షణకు కృషి చేయడం జర ుగుతున్నదన్నారు. సుశిక్షితులైన పైలట్లు, టెక్నిషియన్లు 108 అంబులెన్స్‌లలో అందుబాటులో ఉంటున్నారని, అంబులెన్స్ లలోనే అత్యవసర పరిస్థితుల్లో పురిట ినొప్పులు ఎక్కువైన గర్భిణీలకు సుఖ ప్రసవాలు జరిపిన సంఘటనలు చాలా ఉన్నాయని అన్నారు. విధి నిర్వహణే పరమావధిగా 108 సిబ్బంది తమ విధులు నిర్వహిస్తూ నిరంతర సేవలందిస్తున్నట్లు మహేష్ తెలిపారు.



## వరంగల్ చాప్టర్‌కు నూతన లోకల్‌బాడీ ఎన్నిక



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :

ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో వరంగల్ చాప్టర్‌కు నూతన లోకల్‌బాడీ ని ఎన్నిక చేసినట్టు సంస్థ అధ్యక్షులు ఆచార్య సిహెచ్.రాజేశం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాలలో నిర్వహించిన సంస్థ సమావేశంలో ప్యాటరన్స్‌గా ఆచార్య పి.అమరావేణి, ఆచార్య పి.వరలక్ష్మి, ఆచార్య ఎస్.నరసింహచారి, వైస్ ప్రెసిడెంట్‌లు గా డాక్టర్ డి.రాజశేఖర్, సి.దత్తత్రేయులు, డా. సిహెచ్. చంద్రశేఖర్, ఛార్టర్డ్ అకౌంటెంట్ చంచల్ అగర్వాల్, జనరల్ సెక్రటరీ రాజేందర్ కట్ల, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ ఎం.గిరి ప్రసాద్, ట్రెజరర్‌గా డాక్టర్ ఫణింద్రకటకం, కార్యవర్గసభ్యులుగా డాక్టర్ మహమ్మద్ యాకుబ్, డాక్టర్ పి.రాజిరెడ్డి, డాక్టర్ బి.ప్రగతి, ఎం. సదాశివుడు లను ఎన్నుకున్నట్లు, వీరు ఈ పదవులలో మూడుసంవత్సర కాలం ఉంటారని ఆచార్య రాజేశం ప్రకటనలో పేర్కొన్నారు.

## మహిళ పీజీ కళాశాలలో సావిత్రీబాయి ఫూలే జయంతి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :




యూనివర్సిటీ మహిళా కళాశాల, సుబేదారి లో సావిత్రిబాయి ఫూలే జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. మధుశ్రీ మాట్లాడుతూ, ప్రతి మహిళలో త్రిశక్తి స్వరూపం ఉంటుంది దీన్ని బహిర్గతం చేసి మన శక్తి సామర్థ్యాలను చాటి చెప్పాలి అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వరలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ 2025 క్యాలెండర్‌ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, ఆచార్య ఎస్.జ్యోతి, ఆచార్య వై.వెంకయ్య, ఆచార్య ఈసంనారాయణ, డాక్టర్ మామిడాల ఇస్తారి, సహాయ రిజిస్ట్రార్‌లు డాక్టర్ ఎం.నరసింహరావు, ఆర్.స్వర్ణలత దేవి ఉన్నారు.



## కేయూ ఇంటర్‌యూనివర్సిటీ మహిళల టెన్నిస్‌జట్టు ఎంపిక



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల టెన్నిస్ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు. క్రీడాకారులకు ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి అభినందనలు తెలియచేశారు.

## విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

పర్వతగిరి, జనవరి 4, ప్రభాతవార్త

విద్యుద్ఘాతంతో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని ఏనుగల్‌గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏనుగల్ గ్రామానికి చెందిన మాసాని దిలీప్(20) చర్చి పక్కన గల తన ఇంటిలో మెట్లు కడుతుండగా ఐరన్‌రాడ్ అవసరం వచ్చి బయట ఉన్న ఐరన్ రాడ్ తీసుకురావడానికి వెళ్లగా రాడ్‌ణి పైకి లేపేసరికి పైన ఉన్న 11కేవీ వైరు ప్రమాదవశాత్తు ఆరాడ్‌కి తగలడం వల్ల కరెంట్ షాక్ కొట్టి హాస్పిటల్‌కు తీసుకు వచ్చాక మధ్యాహ్నం మూడు గంటలకు మృతిచెందాడు. అతని తండ్రి రవి ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**కస్తూర్బా, గురుకుల పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ**



*రేగొండ, గణపురం, భూపాలపల్లి రూరల్, చిట్యాల :*

కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రావు అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జంగేడు కస్తూర్బా, రేగొండ మండల కేంద్రంలోని కేజీబీవీ, గణపురం మండలంలోని బీసీ, మోడల్, కేజీబీవీ, చిట్యాల మండలంలోని మోడల్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దుప్పట్ల, రగ్గులు పంపిణీ చేశారు. జంగేడు కేజీబీవీ పాఠశాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి విద్యార్థులతో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున హాస్టల్లో ఉన్న విద్యార్థులు స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని గీజర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని సంక్షేమ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల శాయంపేట బాలుర వసతిగృహంలో బసచేసినప్పుడు హాస్టల్ విద్యార్థులు చలినీలతో స్నానాలు చేయలేకపోతున్నామని, వేడి నీళ్లు ఇప్పించాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి అన్ని సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు ఇవ్వాలని నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులు చదువుకోడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయక ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 40 డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని, ఏవైనా సమస్యలు ఉంటే తనకు తెలియ చేయాలని అన్నారు. విద్యుత్, కిచెన్, మరుగుదొడ్లు, ప్రహరి గోడలు, మైదానం చదును వంటి అన్ని పనులను చేపడతామని తెలిపారు. జంగేడు పాఠశాల చుట్టూ పక్కల బెల్ట్ షాపులు ఉన్నాయని వాటి వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా ఉందా అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే మార్చుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కటకటాలు పంపిస్తామని, ఎంత మాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పదివేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 55 వేల పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గతి పది సంవత్సరాల నుండి ధరలకు అనుగుణంగా మెస్ డైట్ చార్జీలు పెంచలేదని గ్రహించి డైట్ మెస్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. విద్యార్థులకు విద్యార్థి దశలోనే పోషకాలతో కూడిన ఆహారం అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నో కష్టాలను భరిస్తూ మిమ్ములను చదివిస్తున్న మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే స్థాయికి మీరు ఎదగాలని సూచించారు. ఐఏఎస్, ఐపీఎస్, న్యాయవాదులు, వైద్యులు, సాఫ్ట్వేర్లు, సైంటిస్టులు, ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిలుగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు దృష్టికి తెచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రభుత్వం విద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో కొన్ని విద్యార్థులకు వేడి నీటి కొరకు గీజర్స్, సురక్షిత మంచినీటి కొరకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆహారంలో నాణ్యత పాటించాలని, నిరంతరం తనిఖీలు చేస్తామని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారి రాజేందర్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, కౌన్సిలర్లు, ఆయా మండలాల మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెంట్ మోటర్లను దొంగలిస్తున్న ముగ్గురిపై కేసునమోదు

**-లక్షరూపాయల విలువగల కరెంట్‌మోటార్లు స్వాదీనం**

*గార్ల, జనవరి4 ప్రభాతవార్త:*



బావి కరెంట్ మోటార్లను దొంగలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసునమోదు చేసిన సంఘటన శనివారం మండలంలో జరిగింది. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్ గార్ల ఎస్సై షేక్ రియాజ్‌పాష, పోలీస్‌సిబ్బందితో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం సింగరేణి మండలం మదారం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఈసం రాంబాబు, చిలమల్ల వెంకటేశ్వర్లు, ఈసం చుక్కయ్య,లు ఒక ముఠాగా ఏర్పడి రాత్రిసమయాల్లో బావులకు, అమర్చిన మోటార్లను, ఇండ్లను లక్ష్యంగా చేసుకొని బావి కరెంట్ మోటార్లను దొంగతనం చేయడం జరుగుతుందన్నారు. శనివారం సాయంత్రం ఎస్సై షేక్ రియాజ్‌పాష పోలీస్‌సిబ్బందితో మండల పరిధి శేరిపురం, మర్రిగూడెం గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కొండలమ్మ గుడి సమీపంలో ముగ్గురు వ్యక్తులు తాము దొంగలించిన మోటార్లను వాహనంలో తరలించడానికి ఒక్కోక్క మోటార్‌ను ద్విచక్రవాహనంపై తీసుకవస్తు పోలీస్‌లను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా ఛేదించి పట్టుకొని అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో విచారించగా తాము చేసిన నేరాలను ఒప్పుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈసం రాంబాబు, చిలమల్ల వెంకటేశ్వర్లు గతంలో గార్ల బయ్యారం పరిధిలో మోటార్ల దొంగతనాల కేసులో 18రోజులు జైలుశిక్ష అనుభవించి బేయిల్‌పై బయటకు వచ్చారని తెలిపారు. 1లక్ష రూపాయల విలువ గల దొంగలించిన ఐదు కరెంట్ మోటార్లను, 1ద్విచక్రవాహనాన్ని స్వాదీనం చేసుకొని ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎస్సైలు నూరొద్దిన్, రవీందర్, పోలీస్‌సిబ్బంది, తదితరులున్నారు.

## సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతుభరోసా అందించాలి

*గార్ల, జనవరి4 ప్రభాతవార్త:*

యాసంగి సీజన్‌లో సాగులో ఉన్నభూములకే రైతు భరోసా ఇస్తాం అనడం సబబుకాదని, సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా అందించాలని బిజెపి మహిళా మోర్చ జిల్లా అద్యక్షురాలు గుండెబోయిన నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బిజెపి పార్టి కార్యాలయంలో పార్టి మండల అద్యక్షులు జంపాలశ్రీను అద్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమే పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టి అధికారంలోకి రాగానే రైతులకు, కౌలురైతులకు ప్రతి ఎకరాకు 15వేలు రైతుభరోసా అందిస్తామని వాగ్దానం చేసి ఓట్లువేయించుకొని అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయక కమిటీలు అంటు కాలయాపన చేస్తు ఎగనామం పెట్టాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. యాసంగి పంటలతో సంబంధం లేకుండా రెండు పంటలకు రైతుభరోసా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యానవన తోటలు సాగుచేస్తున్న రైతులకు సైతం ఎకరాకు 15వేల రూపాయలు రైతుభరోసా ఇవ్వాలని ఆమే డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి పార్టి మండల అద్యక్షులు జంపాల శ్రీను, గిరిజన మోర్చా మండల అద్యక్షులు వాంకుడోత్ వీర్యానాయక్, మండల మహిళా మోర్చా అద్యక్షురాలు అజ్మిర సుమలత, పూనెం రాంబాబు, శివకృష్ణ, హరినాయక్, కత్తిరాజేష్, శేఖర్, పండు, తదితరులున్నారు.




## ఎడ్ల బండి ఢీకొని వ్యక్తి మృతి

*భూపాలపల్లి రూరల్, జనవరి 4, ప్రభాతవార్త:*



భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.. గొల్ల బుద్ధారం గ్రామానికి చెందిన నూనేటి వెంకన్న (55) వ్యవసాయదారుడు పని నిమిత్తం దూదేకుల పల్లె నుండి గొల్ల బుద్ధారం కు తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న ఎడ్ల బండి నీ ఢీ కొట్టడంతో అతన్ని హుటాహుటిన స్థానికులు భూపాలపల్లి లోని హాస్పిటల్కు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది.

## ఎంఎల్ఎకు ఆహ్వాన పత్రం అందజేసిన జీఎం

*భూపాలపల్లి, జనవరి04, ప్రభాతవార్త*



హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం ప్రోత్సాహ పధకంకు సంబందించిన చెక్‌ల పంపిణీ కార్యక్రమంకు హాజరు కావాలని కోరుతూ భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావును సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి ఆహ్వాన పత్రంను శనివారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో సింగరేణి సెక్యూరిటి ఆఫీసర్ మురళీమోహన్ పాల్గొన్నారు.

## వయోపరిమితిని పెంచిన ఘనత ఏఐటియుసీదే

*భూపాలపల్లి, జనవరి04, ప్రభాతవార్త*



డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి పెంచిన ఘనత ఏఐటియు సికి దక్కుతుందని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. భూపాల పల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో ఫిట్ సెక్రటరీ సదయ్య అద్యక్షతన జరిగిన గేట్‌మీటింగ్‌లో రాజ్‌కుమార్ మాట్లాడారు. సింగరేణిలో నూతన గనులు ఏర్పాటు చేయటం ఎంతో అవసరమని ఈ విషయంలో యాజమాన్యంతో చర్చించట ం జరిగిందన్నారు. గుర్తింపు సంఘంగా గెలిచిన అనతికాలంలో పలు డిమాండ్లను సాధించటం జరిగిందన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల వయో పరిమితిని 40 ఏళ్ల వరకు పెంచటం జరిగిందన్నారు. అలాగే టెక్నిషియన్స్, మైనింగ్ సూపర్‌వైజర్‌లకు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వటం, గతంలో మైనింగ్ సర్టిఫికెట్ ఆలస్యం కావటం వలన ఉద్యోగాలు పోయిన జేఎంఈటిలకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించటం జరిగిందన్నారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 20 లక్షల వడ్డీ లేని రుణం, సోంతింటి కల, పెర్క్స్ మీద ఇన్‌కంటాక్స్ రియంబర్స్ మెంట్, టెక్నిషియన్‌లకు హెల్పర్‌లను ఇవ్వటం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకుపోవటం జరిగిందని వెల్లడించారు. మారుపేర్ల విషయంలో యాజమాన్యంతో చర్చించగా సానుకూలంగా స్పందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ సెక్రటరీ జి శ్రీనివాస్, నాయకులు సుధాకర్‌రెడ్డి, నూకల చంద్రమౌళి, గుండేటీ ఐలయ్య, రాజయ్య, బైరవేణి కోంరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణా తరగతులు జయప్రదం చేయాలి

**-ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్**

*మహబూబాబాద్ టౌన్,జనవరి4,ప్రభాతవార్త:*

ఆదివాసి ట్రైబల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ చైర్మన్, రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యానాయక్ అధ్యక్షతన ఈ నెల 5నుండి 11వరకు నాగార్జునసాగర్‌లో జరిగే అఖిల భారత ఆదివాసి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ పిలుపునిచ్చారు. శనివారం వారు మాట్లాడుతూ ఏఐసిసి, పిసిసి వారు సెలక్షన్ చేసిన డెలిగేట్ ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ శిక్షణా తరగతులను పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సిఎల్‌పి నేత జానారెడ్డి, మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపి రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్, మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్‌లు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.

# కాటారం వార్త

## విషజ్వరాలు ప్రబలకుండా చూసుకోవాలి

**-పిహెచ్‌సి వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక**

**-మేడిపల్లిలో ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు**

*కాటారం, జనవరి 4, ప్రభాతవార్త*



విష జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. మేడిపల్లి గ్రామంలో వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. త్రాగే నీటిని ప్రజలు తప్పకుండా కాచి వడబోసిన నీటిని త్రాగాలని, ప్రజలు విధిగా తప్పకుండా డ్రైడేలు నిర్వహించాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి పరీక్షించి తగిన ఆరోగ్య సూచనలను చేశారు. జ్వరము అని తెలియగానే ఆశా కార్యకర్తను గానీ ఆరోగ్య కార్యకర్తలను గానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గానీ సందర్శించాలని సూచించారు. ఆరోగ్యకేంద్రంలో జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడతాయని తెలిపారు. కావున ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణీ డాక్టర్ మౌనికతో పాటు ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ల్యాబ్ టెక్నీషియన్ సాగర్, ఏఎన్‌ఎంలు పి.లక్ష్మీ, కుమ్మరి రజిత, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, సత్యమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

## మానవ హక్కుల మండలి కమిటీ ఎన్నిక

*కాటారం, జనవరి 4, ప్రభాతవార్త*



జాతీయ మానవ హక్కుల మండలి జాతీయ అధ్యక్షులు ఐలినేని శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారామ్, తెలంగాణ నార్త్ జోన్ అధ్యక్షులు కోరిపెల్లి ప్రశాంత్, భూక్యా సురేష్ ఉత్తర్వుల మేరకు మహదేవపూర్ మండల అధ్యక్షులు సుంకే మధు ఆధ్వర్యంలో కాటారం మండల కమిటీని నియమించినట్లు శనివారం తెలిపారు. అధ్యక్షులుగా జాగిరి మహేష్, ఉపాధ్యక్షులుగా మానెం రాజబాబు, చీఫ్ సెక్రటరీగా బొడ్డు సుధాకర్, జనరల్ సెక్రటరీగా ఆత్కూరి శంకర్, ట్రెజరర్‌గా పోత సంతోష్, కో-ఆర్డినేటర్‌గా పైడాకుల మహేందర్‌లను నియమించినట్లు తెలిపారు. నమ్మకంతో మండల కమిటీలో అవకాశం కల్పించిన అందరికీ కృతజ్ఞతలు నియామకమైన కమిటీ తెలియజేశారు. అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామని, కాటారం మండల పరిధిలో మానవ హక్కుల పట్ల చైతన్యం, హక్కుల రక్షణ, సమాచార హక్కు చట్టం సద్వినియోగం చేసే దిశగా ప్రత్యేక కార్యాచరణతో సభ్యులు అందరం ఉమ్మడిగా అవగాహన కల్పిస్తూ ప్రజలతో మమేకమై బాధ్యతల్ని సంపూర్ణంగా నిర్వహిస్తామని ప్రకటించారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ అధికారులకు ఘన సన్మానం

*కాటారం, జనవరి 4, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐ మొగిలి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశం, కానిస్టేబుల్ శ్రీనివాస్ ను కాటారం సీఐ ఈ.నాగార్జున రావు, ఎస్సై మ్యాక అభినవ్, పలువురు పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-అట్టహాసంగా ట్రస్మా క్రీడోత్సవాలు ప్రారంభం**

*కాటారం, జనవరి 4, ప్రభాతవార్త*




చదువుతో పాటు క్రీడల్లో రాణించేవారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, ఆర్టీఓ సంధానిలు అన్నారు. కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో రెండు రోజుల పాటు జరిగే ట్రస్మా కాటారం సబ్ డివిజనల్ స్థాయి క్రీడా పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ట్రస్మా ఏరియా కమిటీ అధ్యక్షుడు కొట్టె శ్రీశైలం సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, ఆర్టీఓ సంధానీలు క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడా జెండాను ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుందని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుల్లో ఉన్నతంగా రాణించాలని తెలిపారు. ట్రస్మా ఆధ్వర్యంలో క్రీడలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అంతకముందు మండలకేంద్రంలో క్రీడా జ్యోతితో పురవీధుల్లో సబ్ డివిజన్ విద్యార్థులు ర్యాలీగా ఆదర్శ హైస్కూల్ క్రీడా ప్రాంగణం వరకు చేరుకున్నారు. సబ్ డివిజన్ పరిధిలోని 18ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో క్రీడాంశాల్లో పోటీలు హోరాహోరీగా సాగాయి. కార్యక్రమంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్, ట్రస్మా జిల్లా జనరల్ సెక్రటరీ సంపత్ రావు, ఉపాధ్యక్షుడు కార్తీక్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఏరియా కమిటీ కార్యదర్శి రాజబాబు, కోశాధికారి వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, ట్రస్మా జిల్లా కార్యవర్గ సభ్యులు మంజుల, శశి, అదేవిధంగా కరస్పాండెంట్‌లు ఎంఎం శశి గుడ్ మార్నింగ్ గ్రామర్ హైస్కూల్ మహదేవపూర్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ హైస్కూల్ మహదేవపూర్, బి.మంజుల రెడ్డి రైజింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మహదేవపూర్, వి.సుభాష్ చంద్రబోస్ శ్రీ శివచంద్ర విద్యా మందిర్ సూరారం, వి.వెంకటేశ్వర్లు వివేకానంద హైస్కూల్ గారెపల్లి, జే.కార్తీక్ రావు ఆదర్శ హైస్కూల్ గారెపల్లి, ఏ.పృథ్వీ కేంబ్రిడ్జి హైస్కూల్ గారెపల్లి, కె.శ్రీశైలం సువిద్య హైస్కూల్ గారెపల్లి, బి.వెంకటేష్ విద్యానికేతన్ హైస్కూల్ గారెపల్లి, మాంటిస్సోరి హైస్కూల్ గారెపల్లి, వి.రామచంద్రారెడ్డి గౌతమ్ మోడల్ స్కూల్ మహముత్తారం, జె.నవీన్ శ్రీ స్పార్క్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బోర్లగూడెం, వి.సంపత్ రావు శ్రీసాయి వాణి విద్యానికేతన్ తాడిచర్ల, శ్రీ వాగ్దేవి విద్యాలయం తాడిచర్ల, కె.సుదర్శన్ విశ్వ దీప్తి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కొయ్యూరు, వి.శశిధర్ రావు బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ పెద్దతూండ్ల, ఆర్.రాజబాబు విజ్ఞాన జ్యోతి విద్యామందిర్ రుద్రారం, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*టేకుమట్ల జనవరి 4 ప్రభాతవార్త:*



టేకుమట్ల మండలంలోని ఆసిరెడ్డి పల్లె గ్రామ వాస్తవ్యులు జెట్టి మహేందర్ తండ్రి జెట్టి రాజయ్య ఇటీవల మరణించగా శనివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, టేకుమట్ల మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ సర్పంచ్లు మహేష్, నల్లబెల్లి రామా రవీందర్, పున్న కోమల చంద్రయ్య, టిఆర్ఎస్ నాయకులు మారం లింగారెడ్డి, శంకర్, జంగాపల్లి సారయ్య, నేరెళ్ల రామకృష్ణ, జెట్టి మధునయ్య, జెట్టి శ్రీను, ప్రభాకర్ రావు, టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు అక్రమ్, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్, మేడిపల్లి రవి, సొల్లేటి నరేష్, మధ్యల సింధు, జెట్టి రఘు, గువ్వాడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

*రేగొండ, జనవరి 4 ప్రభాతవార్త :*



మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని రేగొండ ఎస్సై ఎన్ సందీప్ కుమార్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం వాహనాల డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై సందీప్ కుమార్ మాట్లాడుతూ వాహనాలను సరైన కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. హెల్మెట్, సీటు బెల్ట్ తప్పకుండా ధరించాలని అన్నారు. పరిమితిని మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించుకోకూడదని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపద్దని సూచించారు. ముఖ్యంగా పై సూచనలు అనేవి పోలీసు వాళ్ల ఫోర్స్ వల్ల కాకుండా, మీ కోసం, మీ మీద ఆధారపడ్డ కుటుంబాల కోసం తప్పకుండా పాటించాలని అన్నారు. ట్రైని ఎస్సై దివ్య, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం, కానిస్టేబుల్ రమేష్ పాల్గొన్నారు.

# యథేచ్ఛగా అక్రమ ఇసుక దోపిడీ..!

**-గోదావరిలో మట్టిరోడ్డుతో టూటీ చేసిన పట్టింపేలేదు**

**-భవిష్యత్‌లో బ్యారేజ్‌కు పొంచి ఉన్న ప్రమాదం**

**-బిఆర్ఎస్ నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత**

*మహదేవపూర్, జనవరి 4, ప్రభాతవార్త*



మంథని నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవానా విచ్చలవిడిగా కొనసాగుతుందని, ఇసుక రవాణా గూర్చి అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత ఆరోపించారు. ఈసందర్భంగా మహదేవపూర్ మండలకేంద్రంలో శనివారం వారు మాట్లాడారు. ఇసుకను గోదావరి నుండి డంపింగ్ చేసుకొని పక్కన పెట్టుకొని అక్కడ ఇనుండి లోడింగ్ చేసుకోవాలని అలాంటిది గోదావరిలో డైరెక్ట్‌గా మట్టిరోడ్లు వేసి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని అన్నారు. దీంతో రాబోయే రోజుల్లో అన్నారం బ్యారేజ్‌కు ప్రమాదం జరిగే అవకాశం ఉందని, బ్యారేజీ కింది నుండే ఇసుక తోడుకుంటూ పోతే ఫిల్లర్లకు ప్రమాదం పొంచి ఉండే అవకాశాలున్నాయని అన్నారు. ఇసుక కాంట్రాక్టర్‌లు కాంట్రాక్టు తీసుకున్నప్పుడు కొంచెం ముందుకు తీసుకెళ్లి డింపింగ్ చేయాల్సింది పోయి బ్యారేజ్ కిందనే మట్టి రోడ్డు వేసి లారీలను గోదావరిలోకి తీసుకొచ్చి ఇసుకను తరలిస్తున్నారని అన్నారు. అదేవిధంగా గ్రావిటీ కెనాల్‌పైన హెవీ వాహనాలు లారీలు నడవడానికి ఆస్కారం లేదన్నారు. కానీ టన్నుల కొద్దీ ఇసుకను లారీల నుండి తీసుకొచ్చి వందల కొద్ది పైగా లారీలు కెనాల్ పైనుండే వెళ్తున్నాయని అన్నారు. దీంతో కెనాల్‌కు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడా ఏప్రమాదం జరిగినా బిఆర్ఎస్ పార్టీకి అంటగట్టినా కాంగ్రెస్ ప్రభుత్వం రోజు ఎన్ని సంఘటనలు జరుగుతున్నా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. అక్రమ ఇసుక రవాణా దందాను వెంటనే మాన్పించి, అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీలను బంద్ చేపించాలని కేదారి గీత డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇసుక లారీల వల్ల ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు.

# ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యం

*శాయంపేట, జనవరి 4, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ఏడాది పాలనలో అభివృద్ధి శూన్యమని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారన్నారు. రైతు భరోసా అందించకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచలేదని, మహిళలకు 2500 ఇంకా ఇవ్వలేదని ప్రభుత్వాన్నివిమర్శించారు. రైతు భరోసాను త్వరగా



అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, ధైనంపల్లి సుమన్, కుసుమ శరత్, మారేపల్లి మోహన్, వలపదాసు చంద్రమోళి, అరికిల్ల ప్రసాద్, కొమ్ముల శివ, నాని, సంతోష్ , కరణ్ బాబు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని సోషల్ వెల్ఫేర్ వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలి

*జనవరి 4, ప్రభాత వార్త బాలసముద్రం*

:ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం హనంకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్ ఈరోజు పి డి ఎస్ యు హనంకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ లోని బీసీ వెల్ఫేర్ ఆఫీసులో అడిషనల్ డిడి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్యు హనంకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ఈరోజు హనంకొండ జిల్లా పరిధిలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ సమస్యల వలయంగా మారాయి అని అన్నారు. హాస్టల్ వార్డెన్స్ సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని



హాస్టల్స్ లో విద్యార్థులకు సరైన ఆహారం అందించకుండా అనేక అవకతవకలు పాల్పడుతున్నారని వారు తెలిపారు, విధులను సరిగ్గా నిర్వహించని వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు ఆదిత్య ఠాగూర్ కలాం చరణ్ వంశీ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర సంఘం నేతలను కలిసిన టీ ఎన్ జీ ఓస్

*ప్రభాతవార్తా సుబేదారి:*

టీ ఎన్ జీ ఓస్ యూనియన్ జిల్లా అద్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీ ఎన్ జీ ఓస్ భవన్ నాంపల్లి లో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ముజీబ్ లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మరియు ముజిబ్ మాట్లడుతూ సోమవారం ఆరవ తేదీన సాయంత్రం ఐదు గంటలకు తెలుగు లలిత కళ తోరణం పబ్లిక్ గార్డన్ నాంపల్లి లో కేంద్ర సంఘం డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ముఖ్య అతిథులు గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, గౌరవ మంత్రివర్యులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,సీతక్క,అనిల్ కుమార్ యాదవ్ పార్లమెంట్ సభ్యులు,ఎమ్ ఎల్ సి కోదండరామ్ ల చేతుల మీదుగా జరుగును అని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరు అయి కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం అసోసియేట్ అద్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు,మెదక్ జిల్లా అధ్యక్షులు నరేందర్,జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్,జిల్లా గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్,కేంద్ర సంఘం నేతలు రాము నాయక్,కొండల్ రెడ్డి,ఉదయ్ భాస్కర్,శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అంధులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన

**మహానీయుడు లూయిస్ బ్రెయిలీఅంధుల కొరకు ప్రత్యేక కమ్యూనిటీ**

**హల్ నిర్మాణానికి కృషి చేస్తా.ఎంపీ డా.కడియం కావ్య**

*ప్రభాతవార్తా సుబేదారి:*

అంధుల కోసం లిపిని సృష్టించి వారి జీవితంలో వెలుగులు నింపిన మహానీయుడు లూయిస్ బ్రెయిలీ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యగారు అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా పరిషత్ సమావేశ భవనంలో తెలంగాణ అంధ ఉద్యోగ మరియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేశారన్నారు. లూయిస్ బ్రెయిలీ చూపు కోల్పోయినందుకు నిరాశ చెందకుండా చూపులేని వారికోసం ప్రత్యేక లిపిని ఆవిష్కరించి ఆరాధ్య దైవంగా నిలిచాడని కొనియాడారు. నేటి ఆధునిక ఆవిష్కర్తలకు బ్రెయిలీ



స్ఫూర్తి ప్రదాత అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడిన మీలో ప్రతి ఒక్కరు ఇతర విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచి చేయూత నందించి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంధులకు అండగా నిలుస్తోందన్నారు. అంధుల కొరకు ప్రత్యేక కమ్యూనిటీ హల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అంధుల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బ్రెయిలీ లూయిస్ జన్మదినం సందర్భంగా రక్త దానం చేసిన చేసిన అంధులను ఎంపీ అభినందించి వారికి సర్టిఫికేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ దీజూవీ బి రాజమని, హన్మకొండ దీజూవీ జయంతి, భూపాలపల్లి దీజూవీ చెన్నయ్య, ప్రమోద్ హాస్పిటల్ లీ.దీ వెంకట్ రామ్ రెడ్డి, అనురాగ్ వెలిఫేర్ సొసైటీ అధ్యక్షురాలు అనిత రెడ్డి, తెలంగాణ అంధ ఉద్యోగ మరియు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :*

భారతమాజీ ప్రధాని దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ బాద్యులు కొనియాడారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని అర్ధశాస్త్ర విభాగంలో వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు ఆచార్య బి.సురేష్‌లాల్ అధ్యక్షతన దివంగత మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మౌనం పాటించారు. మన్మోహన్ సింగ్ భారత దేశానికి గొప్ప దార్శనికుడని, అయన ప్రవేశ పెట్టిన సరళీకృత ఆర్థిక విధానాలు, సంస్కరణలతో భారతదేశాన్ని పరుగులు పెట్టించిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని సొసైటీ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మొహమ్మద్ సిరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సుధాకర్ రావు, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,బాధ్యులు ఆచార్య కొక్కొండ విజయబాబు, ఘంటా రామిరెడ్డి,డాక్టర్ రవికుమార్ ఆచార్య, శనిగరపు రాజ్ మోహన్, డాక్టర్ అనితా రెడ్డి,సిద్దోజు విద్యాసాగర్, సాగంటి మంజుల, పగడాల సరళ, బిట్టవరం శ్రీమన్నారాయణ,,మైస ఎర్రన్న, డాక్టర్ సుద్దాల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.






# డాక్టర్ రాజేందర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు

**పాల్గొన్న రాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి**

*రాయపర్తి ప్రభాతవార్త జనవరి4*



గౌరవ శాసనసభ్యురాలు హనుమ్నాడ్ల యశ్విని ఝాన్సీ రేడ్డి ఆదేశాల మేరకు దశాబ్దాలుగా ప్రజాసేవే ఎజెండాగా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్న ఝాన్సీ రెడ్డి గారి కుటుంబం,అందరికీ ఆదర్శనీయంఈ రోజు రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,విద్య వైద్యం సామాజిక అంశాలుగా,దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న,నియోజకవర్గ నాయకులు, డాక్టర్ రాజేందర్ రెడ్డి గారి జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి,శుభాకాంక్షలు తెలిపి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందిఈ సందర్భంగా రవీందర్ రేడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ గారి రెడ్డి గారి కుటుంబం,దశాబ్దలుగా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు,వారు ఏ రాజకీయ జెండా లేనప్పుడే ప్రజాసేవ ఏజెండాగా విద్యా,వైద్యం సామాజిక అంశాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన వారి జీవితం ఆదర్శప్రాయమని అన్నారు,దేవుడు ఝాన్సీ రెడ్డి గారి దంపతులకు,వారి సేవలను మరింత విస్తరించేలా ఆయురారోగ్యాలు,శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని,ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ.

*శాయంపేట, జనవరి 4, ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు బాల్నే తిలక్ బాబు ఇటీవల గుండెపోటుతో మరణించగా ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి శనివారం పరామర్శించి ఓదార్చారు. తహ రాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేణికుంట్ల సుమన్ తల్లి రాజమ్మ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గుండ్ర వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, తహరాపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య, కొమ్ముల నాని, కొమ్ముల శివ, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ ఎక్సైన్స్ అవార్డుకు ఎంపికైన డా.సుదర్శన్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుదర్శన్ నిమ్మ కు 24 సోషల్ క్రాఫ్ట్ 24 సోల్యుషన్స్" సంస్థ యూనివర్సల్ ఎక్సెన్స్ అవార్డు 2024కు ఎంపిక చేశారు. దీనికి సంబందించిన సమావేశం ఈఎ మెయిల్‌లో అందినట్టు డాక్టర్ సుదర్శన్ శనివారం వెల్లడించారు. డాక్టర్ సుదర్శన్ లీడర్షిప్‌లో చూపిన ప్రతిభకు ఈ అవార్డు వచ్చినట్టు తెలిపారు. డాక్టర్ సుదర్శన్‌ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు అభినందించారు.

# ఐసిడిఎస్ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయి లో అంకితభావంతో లబ్దిదారులకు నాణ్యమైన సేవలు అందించి ములుగు జిల్లాను అన్ని అంశాల్లో ముందంజలో నిలపాలి

శ్రీమతి కూచన శిరీష,
జిల్లా సంక్షేమ అధికారిణి



**ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం లో జిల్లాలోని 4 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో పని చేయుచున్న కార్యాలయ సిబ్బంది, ఐటీ వింగ్ జిల్లా కోఆర్డినేటర్ మరియు పోషణ్ అభియాన్ సిబ్బంది తో ఐసిడిఎస్ ద్వారా జిల్లాలో జరుగు తున్న వివిధ కార్యక్రమాలపై సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా గతనెల నిర్వ హించిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వాటి అమలు స్థితిగతులను పరిశీ లించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి కె. శిరీష గారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఐసిడిఎస్ సేవలను మరింత పటిష్టంగా అమలుచేయడం పై గౌరవ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) గారు రాష్ట్ర స్థాయి లో సమీక్షా సమావేశంను నిర్వహించారని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా లబ్దిదారులకు ఐసిడిఎస్ ద్వారా సమగ్రమైన సేవలను ఎలా అందించాలని అన్ని జిల్లాల జిల్లా సంక్షేమ అదికారులకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలో ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. లబ్దిదారులకు సకాలంలో నాణ్యమైన సేవలు అందాలంటే జిల్లాలో ఉన్న సీడీపీఓ లు మరియు వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది అందరు సమన్వయముతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీలు, బాలింతలు మరియు 3 నుండి 6 సం.ల లోపు వయస్సున్న పిల్లలు అందరూ ప్రతీ రోజు అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చూడాలని, లబ్దిదారులకు అక్కడే నాణ్యమైన పౌష్టికాహ్నార అందించాలని సూచించారు. 3 నుండి 6 సం.ల వయస్సున్న పిల్లలకు కార్పొరేట్ కీ దీటుగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అమ్మ మాట – అంగన్వాడీ బాట అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, దాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణను కూడా అందించడం జరిగిందని గుర్తుచేశారు. కావున ఈ అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యే 3 నుండి 6 సం.ల వయస్సున్న చిన్నారులకు తప్పని సరిగా ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని సూచించారు. అలాగే మన శాఖ ద్వారా లబ్దిదారులకు అందించే వివిధ రకాల సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసి వాటిని నిరంతరం సులభరీతిలో పర్య వేక్షించేలా వివిధ యాప్ లను ప్రారం భించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వ హించేందుకు అంగన్వాడీ టీచర్లకు అందరికీ స్మార్ట్ ఫోన్ లు కూడా అందించడం జరిగిందని అన్నారు. కాగా అంగన్వాడీ టీచర్లు తమ అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ది దారుల నమోదు, వారి హాజరు, వారికి అందిస్తున్న సేవలకు సంబంధించిన వివిధ వివరాలను ఎన్ హెచ్ టీ ఎస్ పోషణ్ ట్రాకర్ యాప్ లలో విధిగా నమోదు చేసేలా సెక్టార్ స్థాయి లో సూపర్వైజర్లు, ప్రాజెక్టు స్థాయి లో సీడీపీవో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ప్రతీ ప్రాజెక్టు కు అందుబాటులో ఉన్న పోషణ్ అభియాన్ సిబ్బంది సేవలను వినియోగ్నిచు కోవాలని సూచించారు. కావున, క్షేత్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికార యంత్రాంగం అందరూ అంకితభావంతో మరియు సమన్వయము తో పనిచేసి మన జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టీ ఎస్ గారి మార్గదర్శకత్వం లో మన మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) గారి ఆలోచనలకు అనుగుణంగా మన ములుగు జిల్లాను అన్ని అంశాల్లో ముందజలో ఉంచేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు, ఏటూరునాగారం, వెంకటాపురం ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో పనిచేయుచున్న కార్యాలయ సిబ్బంది, ఐటీ వింగ్ జిల్లా కోఆర్డినేటర్ మరియు పోషణ్ అభియాన్ సిబ్బందితో తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ నిరసన తెలిపిన ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు



**ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాల్లో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె శనివారం నాటికి 26వ రోజుకు చేరుకుంది.గత సంవత్సరం రిలే నిరాహారదీక్ష లు చేస్తున్న క్రమంలో అప్పటి టీపీసీసీ అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రివర్యులు హనుమకొండలోని ఏకశిలా పార్క్ యందు సమ్మె చేస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో ఆ నలుగురి ఉద్యోగాలు తీసేస్తే తప్పకుండా మీ ఉద్యోగాలు రెగ్యులర్ అవుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే తప్పకుండా 100 రోజుల్లో మీయొక్క సమస్యలను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని ఈరోజు గుర్తు చేస్తూ ఎక్స్ ద్వారా సమగ్ర శిక్షా ములుగు జిల్లా నుంచి ముఖ్యమంత్రివర్యులకు రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు ఎస్ఎంఎస్ ద్వారా సీతక్కకు గతంలో ఇచ్చిన మాటను గుర్తుచేస్తూ ఎస్ఎంఎస్ పంపడం జరిగింది. తప్పకుండా ఈరోజు జరిగే క్యాబినెట్ సమావేశంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చి మన సమగ్ర శిక్షా ఉద్యోగుల జీవితాలలో వెలుగు నింపాలని ప్రభుత్వానికి జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. ఈరోజు లీళిశిళీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, చిరంజీవి,కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, సుజాత, సమన్వయకర్తలు రమణి,మమత, సుబ్బారెడ్డి, నీలం బాబు,రవి, సంజీవ, రవికుమార్,దేవేందర్,జయ వసంత లక్ష్మి, రమేష్, దేవేందర్, తిరుమల, చందన,స్వాతి,స్పెషల్ ఆఫీసర్ల భాగ్యలక్ష్మి, జయ వసంత లక్ష్మి, పుష్పనీల, అశ్వీని, సుజాత,వెంకటలక్ష్మి, లలిత,దేవి, ఉమాదేవి, సుగుణ, ప్రమీల,అర్చన, ప్రతిభ,రాణి, శాంత,అనిత,సుజాత లావణ్య, కళ్యాణి, స్వాతి, విజయలక్ష్మి,శైలజ,అన్నపూర్ణ స్వప్నలత, యశోద, ఆదిలక్ష్మి మరియు సమగ్ర శిక్షా ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా తెలంగాణ వసతిగృహ అధికారుల ఫోరం ఎన్నికలు

### ఫోరం అధ్యక్షురాలుగా సరిత ఫోరం కార్యదర్శిగా ప్రశాంత్

**ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :**

టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పోలురాజు అధ్యక్షతన తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ అధికారుల ఫోరం ఎన్నికలు టీఎన్జీవోస్ భవన్ ములుగులో నిర్వహించడం జరిగింది. ఎన్నికల అధికారిగా శ్రీమతి మేడి చైతన్య జిల్లా కార్యదర్శి వ్యవహరించారు. ఫోరం అధ్యక్షురాలిగా శ్రీమతి సరిత, కార్యదర్శిగా శ్రీ జి. ప్రశాంత్ గార్లను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. వి .రంగారావు అసోసియేట్ ప్రెసిడెంట్, డి చక్రవర్తి కోశాధికారి, వైస్ ప్రెసిడెంట్ గా జె .శ్రీనివాస్, పి శ్రీలత, పి మానస, సహ కార్యదర్శులుగా టీ రవి, బి కుమారస్వామి, ఏ రేణుక, ఇ .ఓదెమ్మ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎన్ .నాగరాజు పబ్లిసిటీ సెక్రటరీ, ఎం లక్ష్మి కల్చరల్ సెక్రెటరీ, ఇ.ప్రతాప్ ఆఫీస్ సెక్రటరీ మరియు ఈసీ మెంబర్లుగా ఎల్ రామదాస్ ఎస్ సదాలు, ఆర్ మనోజ్ కుమార్, ఎం. రామన్నలను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు పోలురాజు ఎన్నుకోబడిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫోరం సభ్యులతో కలిసి ప్రస్తుతం వసతి గృహ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపైన శ్రీ ఎం. సంపత్ రావు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి తోడ్పడుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీమతి పి . శ్రీవాణి పాల్గొన్నారు.



# ములుగు వార్త



## మారేడు కొండ మత్తడి వెడల్పు 15 మీటర్లు పెంపు

**ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామ శివారులో ఉన్న మారేడు కొండ చెరువు మత్తడిని వెడల్పు చేసేందుకు గాను నీటిపారుదల శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు గత రెండేళ్ల క్రితం కురిసిన అతి భారీ వర్షాల కారణంగా చెరువుకు ఆరు చోట్ల గండ్లు వడి నీరంతా వెళ్ళిపోయింది అప్పటినుండి చెరువు మరమ్మ తుకు నోచుకోకపోవడంతో రైతులు మూడు పంటలు నష్టపోయారు. అయితే చెరువుకు మత్తడి ఇరుకుగా ఉండడం ఒక కారణం కావడంతో అధికారులు మత్తడిని వెడల్పు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేశారు. ఇరుకుగా ఉన్న మత్తడిని వెడల్పు చేసేందుకుగాను 15 మీటర్లు పొడవును ముత్తడి పెంచేందుకు చర్యలు తీసుకోనున్నారు.

## మండల శాఖ ఆధ్వర్యంలో వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :**



పీ ఆర్ టీ యు టీ ఎస్ వెంకటాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో మండల అభివృద్ధి అధికారి శ్రీ మూడు రాజు గారి చేతుల మీదుగా 2025 క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్య క్రమంలో ఎంపిఒ శ్రీ శ్రీనివాస్ గారు పలుపంచుకోగ ఈ కార్యక్రమానికి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ బండి సురేష్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీ అడిచర్ల రాజయ్య గారు,ప్రధాన కార్యదర్శి శ్రీ బొంతల కమలాకర్ గారు,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పెండ్యాల సతేంద్రం గారు మరియు శ్రీ పావుశెట్టి శ్రీనివాస్ గారు,రాష్ట్ర కార్యదర్శి శ్రీ చిట్టిబొమ్మల శ్రీనివాస్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కనుకుంట్ల కిషోర్ బాబు గారు, జిల్లా కార్యదర్శి శ్రీ సూత్రాల రవి గారు మరియు ప్రాథమిక సభ్యులు శ్రీ లియాకత్ అలీ గారు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎంపీడీఓ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పేద పిల్లల అభ్యున్నతికి పాటుపడాలని విధులు సక్రమంగా నిర్వహిస్తూ హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని అన్నారు.

## ఎల్ఓసి అందజేత



**చండూరు,జనవరి4,ప్రభాతవార్త:** మునుగోడు శాసన సభ్యులు కోమట రెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న చండూరు మున్సిపాలిటీకి చెందిన మహ్మద్ యూసుఫ్‌కు ఎల్ఓసి 2లక్షల 50వేలు మంజూరు కాగా, శనివారం వారి కుమారుడు నదీమ్‌కు శనివారం ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్,ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# కాలయాపనలో కాలువ పనులు

..పనులపేరుతో కోట్లు దుర్విని యోగం
..అసంపూర్తి పనులతో స్తానికులు ఉద్యోగులు ఇక్కట్లు
..ఏడాది కాలంగా పనులు చేస్తూనె ఉండె
..పనులను పట్టించుకునే నాధుడే లేడాయె





**తాడ్వాయి ప్రభాతవార్త (జనవరి04)** మండల కేంద్రమైన తాడ్వాయిలో చేపట్టిన పనులు కాలయాపనలో ఉన్నాయి. ఏడాదికాలంగా పనులు చేయడం, ఇంకాపూర్తికాక పోవడం వాళ్లనిర్లక్షానికి నిదర్సనంగా ఉందని స్తానికులు ఆరోపిస్తున్నారు రోడ్డుకు ఇరువైపుల సైడుడ్రైనేజి కోసమని బస్టాండ్ వైపున కందకాలుతీసి ఎస్సీ కాలనికి వెల్లెరోడ్డు నుంచి మసీదువరకు, కాలువ పనులు పూర్తిచేశారు. ఆశ్రమస్కూల్ వైపువ 100అడుగుల పోడవున కడ్రైనేజికి కందకాలు 70 అడుగూలు తీసిపైన బిల్లలు వేశారు మిగతావి చేయవలసి ఉండెను. వదిలేసి ఆంద్రాకు కూలీలువెల్లారు పోయినసంక్రాంతి పండుగకు వెల్లి, దసరాకువచ్చారు నాలుగురోజులు చేసిమళ్లీవెల్లారు. రెండు రోజుల కిందవచ్చారు. పనులుప్రారంబించారు. ఈపనులు ఎప్పుడో పూర్తి చేయాల్సింది. అధికారులు పరశీలించడంలేదు. కాంట్రాక్టర్ వచ్చిచూసుడు లేదు. డ్రైనేజి పనులుపూర్తి కాకపోవడంతో ఆశ్రమస్కూలు విద్యార్థులు, పశుల అసుపత్రి వైద్యులు, వ్యాదులుసోకిన పశులను తీసుకోను ఆసుపత్రికి వెల్లాలంటె ఇబ్బందులు పడుతున్నారు. గెస్టౌజుకువెల్లాలంటె తహాశీల్దార్ వాహనంలో పలికి వెల్లాలంటె కాలువఆటంకం ఏర్పడింది. మొరంపోసి దారిచేసుకున్నారు.పనులుతొందరగా పూర్తిచేసి స్తానికులకు, ప్రయాణికులకు సౌకర్యంగా ఉండెందుకు చూడాలనికోరుతున్నారు.

# ఎర్రగడ్డ గ్రామానికి రోడ్లు వద్దా...?

..ఈగ్రామాన్ని ఎవరు కూడ పట్టించు కోవడం లేదు
..కూలి చేస్తెనె పూట గడుస్తదనె విధంగా ఉంటరూ
..ఉద్యోగాలు, చదులవుల పనుల్లేక యువకులు పస్తులు



**తాడ్వాయిప్రభాతవార్త (జనవరి04)** మండలకేంద్రం అయినతాడ్వాయిలని ఆశ్రమహైస్కూల్ పక్క నుంచి వెల్లే రోడ్డు ఎర్రగడ్డకు వెల్లుతుంది. నిరుపేదలు నివసించే ఎర్రగడ్డగ్రామం ఈగ్రామం ఏర్పడే ముందు ఇక్కడ ఎర్రమట్టి ఉండేది. ఎత్తుగ ఉంటుంది. ఉద్యోగాలు లేవు ఉన్నతచదువులు లేవు, యువతి, యువకులకు ఉపాదిపనులు లేవు, ఇండ్లునిర్మించుకున్నారు. గల్లీరోడ్లు రెండు మూడు ఉన్నాయి పిచ్చిచెట్లు మొలచి నల్లానీళ్ల నిలిచి రోడ్లన్ని అద్వాన్నంగా మారాయి.,పట్టించుకున్న నాధుడే కరువయ్యరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి కూతవేటుదూరంలో ఉన్నఈ పేద. గ్రామంలో రోడ్లను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. సైడు కాలువల లేక నల్లాల నీళ్లన్నివృథాగ పోతున్నాయి. ప్రధానరోడ్డు వెంబటి నీళ్లనిలుస్తున్నాయి. బురదమయం అవుతుంది. ఈగ్రామం అధికారుల దృష్టికేరాలేదు. ఇక సమస్యలను ఏమి పట్టించు కుంటారని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .అన్నివర్గాల ప్రజలు నివస్తున్న ఈగ్రామం ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధపెట్టిన దాఖలాలు లేవం టున్నారు. ఇప్పటికైన అదికారులు గ్రామంలో నెలకొన్న సమస్యలను పట్టించుకుని పరిష్క రించాలని కోరుతున్నారు. ప్రజా ప్రతి నిధులు గ్రామంవైపున కన్నెత్తిచూడరు. అధికారులు పట్టించుకోరు.

## మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

నల్లబెల్లి, జనవరి 4, ప్రభాతవార్త



తనకు వివాహం జరగడం లేదని తనకంటే ముందు చెల్లలికి వివాహం జరిగిందని మనస్థాపం పెంచిన ఓ యువతి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రుద్రగూడెం శివారు పెద్దతండాలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలంలోని రుద్రగూడెం శివారు పెద్దతండాకు చెందిన అజ్మీర వసంత(32) అనే మహిళకు చాలా కాలం నుండి పెళ్లి సంబంధాలు చూస్తున్నప్పటికీ ఏ సంబంధం కుదురకపోవడంతో పాటు తన చెల్లెలు ఇద్దరికి వివాహం జరిగిందని మనస్థాపం చెందిన శుక్రవారం రోజు సాయంత్రం ఇంట్లో ఉన్న గుర్తు తెలియని పురుగుల మందు తాగి నురుగులు కక్కుతుండగా మనించిన కుటుంబ సభ్యులు వెంటనే నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. మృతురాలు అన్న అజ్మీర రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ వి.గోవర్ధన్ పేర్కొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

**నల్లబెల్లి, జవనరి 4, ప్రభాతవార్త** మద్యానికి బానిసై అనారోగ్యంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని బోల్లోనిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం బోల్లోనిపల్లి గ్రామానికి చెందిన రాగుల రాజయ్య కుమారుడు రమేష్(27) గత కొన్ని రోజులు గా లారీ డ్రైవర్‌గా విధులు కొనసాగిస్తూ మధ్యానికి బానిస అయ్యాడు. దీంతో అనారోగ్యానికి గురై తన అంతర్గత అవయవాలు కాలెయం, ఊపిరితిత్తులు కిడ్నీలు పూర్తిగా చెడిపోవడంతో శుక్రవారం ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ వి.గోవర్ధన్ పేర్కొన్నారు.

## దాహంతో అలమటిస్తున్న కాటాపురం ఎస్సికాలనీ ప్రజలు

.కాలిపోయిన విద్యుత్ మోటర్ పైపట్టింపేది?
..ఈకాలనీకి చేతిపంపులు వేయలేదు
..కాలనీ వాసుల దాహం తీరుస్తున్న ఎంపిటీసి బోరు

**తాడ్వాయిప్రభాతవార్త (జనవరి04)** మండలంలోని కాటాపురం ఎస్సికాలనీలో తాగునీటి ఎద్దడినెలకుందని కాలనీవాసులు విలేకర్లకు తెలిపారు ఈసందర్బంగా కాలనీప్రజలు మాట్లాడుతూ ఈకాలనీకీ నీళ్లసరఫరా చేసెబోరు నెలకిందట కింద కాలి పోయిందన్నారు. అప్పటినుంచి తాగునీరు సరఫరానిలిచి పోయింది. కాటాపురం సమీపంలోని అన్నారంలోరోడ్డుపక్కనె బోరువేశారు. కాలనీ ప్రజలందరికి తాగూనీటిని అందించేది అలాంటిది మోటర్ కాలిపోయింది నీళ్లు రావడంలేదు. అందరం దాహంతో అలమటిస్తున్నా మన్నారు .ఈకాలనీలోని తెలసిన ఓపెద్దమనిషి మాజీ ఎం పి టీ సి ఇంట్లో బోరు నీటిని పట్టుకుని దాహం తీర్చు కుంటున్నామని తెలిపారు. మిగతా ఇండ్లవాళ్లు పక్కనగల తెలసిన వారిఇంట్లోని బావినీళ్లు తెచ్చు కుంటున్నట్లు తెలిపారు. ఈవిషయం కాటాపురం క్రాస్ రోడ్డంతా తెలుసని అన్నారు. అధికారులు పట్టించుకుని బోరును మరమ్మత్తులు చేయించాలని పెద్దలు పులి రవి,బుడేసాబ్, మద్రినరేష్ బందెల తిరుపతి, దానుక నర్సింగరావు మద్దూరి రాజు బందెల వెంకన్న, కుసుమ, వెంకటేశ్వర్లు, సాయిరి,లక్ష్మినర్సు ,తాగునీటి ఎద్దడి నెలకున్నది నిజమేఅనితెలిపారు. ఎంపీడీఓ పట్టించు కోవాలని కోరారు. 50 నుంచి 60 కుటుంబాలు ఉంటాయి. తాగునీటికోసం ఎన్నిఇబ్బందులు పడుతున్నారో అని అంటున్నారు.ఈకాలనీ ప్రజలు నిత్యంకూలికి వెల్లితేనె పూటగడుస్తుంది తాగునీళ్లకోసమె ప్రతీరోజు ఇబ్బంది పడవలసివస్తుంది అంటున్నారు.

# ఏటూరునాగారం వార్త

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

వాజేడు ప్రభాత వార్త.. :




ములుగు జిల్లా వార్త క్యాలెండర్ ను భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు శనివారం భద్రాచలం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తాపత్రిక ప్రజా సమస్యలను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తుందని సమాజంలో పత్రికా విలువలను కాపాడుతూ గత 30 సంవత్సరాల నుండ పత్రికా రంగంలో రాణిస్తుందని భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పత్రిక విలువలను కాపాడుతూ ప్రజా సమస్యలపై ప్రజల గొంతుకగా ఉండాలని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత వర్మ ,ములుగు జిల్లాకు నాయకులు చెన్నం ఎల్లయ్య, వార్త పాత్రికేయులు దావూద్, భద్రాచలం నాయకులు అరికిల్ల తిరుపతిరావు, ఎండి నవాబ్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఐని మద్యాదపూర్వకంగా కలిసిన పద్మశాలీలు

నల్లబెల్లి, జనవరి 4, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల పద్మశాలిలు శనివారం స్థానిక ఎస్ఐ వి.గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయిని తినిపించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో హసకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షుడు భోగా భద్రయ్య, నల్లబెల్లి గ్రామ అధ్యక్షుడు ఉడుత రమేష్, కార్యదర్శి బొద్దుల దశరథం, కోశాధికారి వేముల రాజు, సభ్యులు, క్యాతం మొగిళి, బుద్దుల నర్సయ్య, దేవుల్లపల్లి శ్రీనివాస్, సామల దేవేందర్, మార్త మార్కండేయ, కొత్తగట్టు సుధాకర్, ఉడత వీరన్న, సామల రాజు, రామ్మూర్తి, సుదర్శన్, లక్ష్మీనారాయణ, రమేష్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వైరస్ సోకిన వీది కుక్కలు...ఆందోళనలో జనాలు

పట్టించుకోని సంబందిత అధికారులు

**నడికూడ,ప్రభాతవార్త:** గ్రామాల్లో వింత వైరస్ సోకిన వీది కుక్కలు వీదుల్లో మనుషుల మద్య తిరుగుతున్నాయి.తద్వారా మనుషులకు కూడా రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రజారోగ్యంపై సంబందిత అధికారులు పట్టింపు చేయడం లేదని,ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు గ్రామాల్లో వెల్లువెత్తుతున్నాయి.వైరస్ సోకి చర్మ సంబంద వ్యాదుల బారిన పడిన కుక్కలు వీదుల్లో,ఇండ్ల పరిసరాల్లో మనుషులు తిరిగిన చోట తిరుగుతూ ఉన్నాయి.చిన్న పిల్లలు కూడా బయట తిరుగుతూ ఉంటారు వాటి వలన పిల్లలకు కూడా ఏదైనా అంటు వ్యాదులు ప్రభలే అవకాశం ఉంది.అవి ఎక్కడ కరుస్తాయోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.వాటికి ఎలాంటి వైరస్ సోకిందో తెలియదు కాని వాటిని చూస్తే భయంకరంగా కనిపిస్తున్నాయి.గ్రామాల్లో క్రమంగా వీటి సంఖ్య పెరుగుతూ ఉంది.అంతే కాకుండా గ్రామాల్లో కుక్కల బెడదతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు.గ్రామాల్లో వీది కుక్కలు స్వైర్య విహారం చేస్తూ దారిన వెళ్లే వాహనాలను వెంబడిస్తున్నాయి దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైన సంబందిత అధికారులు పట్టించుకొని గ్రామాల్లో వైరస్ సోకిన కుక్కల నుండి మనుషులకు అబ్బందులు కలగకుండా,గ్రామాల్లో కుక్కల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## గిరిజనుల జోలికి వస్తే సహించం

### -ఎన్టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామన్న నాయక్

చెన్నారావుపేట, జనవరి 4, (ప్రభాతవార్త)

రాజకీయ కుట్రతో గిరిజనుల తండాల జోలికి వస్తే సహించేది లేదని నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్న నాయక్ అన్నారు.ఈ మేరకు మండలంలోని పత్తినాయక్ తండ గ్రామంలో



శనివారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు గిరిజనులకు అందాలనే లక్ష్యంతో నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను గ్రామపంచాయితులుగా ఏర్పాటు చేశారన్నారు.అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి విస్మరించిందన్నారు.పత్తి నాయక్ తండాను తిరిగి అమీనాబాద్‌లో కలుపడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దారవత్ సుభాష్ నాయక్, భూక్యా కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్

నర్సంపేట, జనవరి 4, (ప్రభాతవార్త)

12వ వార్డులో అభివృద్ధి పనులను శనివారం స్థానిక కౌన్సిలర్ ఎండి మహబూబ్ పాషా ప్రారంభించారు.మున్సిపల్ నిధుల నుండి అండ్



సుదర్శన్ ఇంటి నుండి గంధం చంద్రమౌళి ఇంటి వరకు మరియు సుంకరి కిషోర్ ఇంటి వరకు 100 మీటర్ల సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీలు కల్వర్టులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ ఎండి మహబూబ్ పాషాకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొలిశెట్టి పూర్ణచంద్రరావు, గండి లింగయ్య, కోడం సాంబయ్య, గంధం చంద్రమౌళి, కక్కెర్ల అశోక్, అంద్రు సుదర్శన్, తోట సత్యనారాయణ, సుంకరి కిషోర్ మరియు మహిళలు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ఆటలను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్

నర్సంపేట, జనవరి 4, (ప్రభాతవార్త)

యువ యూత్ సర్వాపురం ఆధ్వర్యంలో కీ.శే.మునిగాల పద్మ మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ 2025 సీజన్ 1 సంబంధించిన 24 జట్టులు పాల్గొంటున్న క్రికెట్ టోర్నమెంట్ ఆటలను శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, క్రికెట్ క్రీడల నిర్వాహకులు బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీనివాస్, శీలం భాను ప్రసాద్, మునిగాల రాజు రెడ్డి, న్యాయవాది పుట్టపాక రవి, మల్లికార్జున్, కొంకీస ముఖేష్, విగ్నేష్, యువ యూత్ సభ్యులు సర్వాపురం నర్సంపేట పట్టణం క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై గోవర్ధన్

నల్లబెల్లి, జనవరి 4, (ప్రభాతవార్త)

విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగించకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై వి.గోవర్ధన్ విద్యార్థులకు సూచించారు.స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళితో పాటు బాలలకు సంబంధించిన చట్టాలపై,సైబర్



నేరాల నియంత్రణపై స్థానిక ఎస్సై వి.గోవర్ధన్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి స్నేహ సంబంధాలను పెంపొందించుకొని విద్యతో పాటు క్రీడలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.18 సంవత్సరాలలోపు బాల బాలికలు ద్విచక్ర వాహనంతో పాటు ఇతర వాహనాలను నడపకూడదని అలా నడిపినట్లయితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేయాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు మొబైల్ ఫోన్లకు దూరం ఉండడం,మొబైల్ ఫోన్లలో అనవసరమైన ఆప్స్ డౌన్లోడ్ చేసుకొని కష్టాలు కొని తెచ్చుకోకూడదని ఆయన విద్యార్థులకు తెలిపారు.వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచి అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.అపరిచిత వ్యక్తులు తమ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి తగు రక్షణ పొందాలన్నారు. కష్టపడి ఇష్టంగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి తన చిన్న నాటి పాఠశాలలో జరిగిన విషాలను విద్యార్థులతో పంచుకున్నారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

## రామస్వామి కుటుంబానికి అండగా ఉంటాం-డీటీఎఫ్

నర్సంపేట, జనవరి 4, (ప్రభాతవార్త)

రామస్వామి కుటుంబానికి అండగా ఉండి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రాయితులను వచ్చే విధంగా చూడడం జరుగుతుందని డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి అన్నారు.నర్సంపేట మండలంలోని ఇటికాలపల్లిలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసిన గొర్రె రామస్వామి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా రామస్వామికి



శనివారం నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం లింగారెడ్డి మాట్లాడుతూ రామస్వామి డిటిఎఫ్ సంఘంలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేయడంతో పాటు ఉద్యోగ ధర్మంతో వృత్తి నిబంధనలను పాటించి విద్య అభివృద్ధికి ఎంతగానో కృషి చేయడం జరిగిందన్నారు.రామస్వామి అకాల మరణం డిటిఎఫ్‌కు తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ అధ్యక్షులు శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, కె.కొమ్మాలు, దార్ల రవీందర్, కుమారస్వామి, పాలడుగుల రాజేందర్, ఈదుల వెంకటేశ్వర్లు, నెల్లుట్ల భాస్కర్, పి శ్రీనివాస్ రావు, పి.రవి, లక్ష్మయ్య, కొర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, జనవరి 4, (ప్రభాతవార్త)

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన ఎలకంటి చిన్న ఎల్లయ్య అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. మృతుడి పార్థీవ దేహానికి



ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పూలమాల వేసి సంతాపం తెలిపారు. మృతుని భార్యను పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో ఎంసిపిఐయు నాయకులు నాగెల్లి కొమురయ్య, మహ్మద్‌రాజసాహెబ్, కుసుంబ బాబురావు, కన్నం వెంకన్న, రాజమౌళి, ఎల్లబోయిన రాజు, కొసల్యకాగా మండలంలోని రేబల్లె గ్రామానికి చెందిన మహ్మద్ యాకుబ్ అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని పార్థీవ దేహానికి ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పూలమాల వేసి సంతాపం తెలిపారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో నాయకులు కుసుంబ బాబురావు, మహ్మద్ రాజసాహెబ్, సింగతి మల్లికార్జున్, బుడిమె సురేందర్, పేరబోయిన ఐలోని, హుస్సేన్, కొమురయ్య తదితరులు ఉన్నారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడుపాలి

దుగ్గొండి, జనవరి 4, (ప్రభాతవార్త)

ద్విచక్ర వాహన దారుడు తలకు హెల్మెట్ పెట్టుకొని వాహనాలు నడుపాలని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శనివారం దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ మాసం



సందర్భంగా నర్సంపేట నుండి వరంగల్‌కు వెళ్లే హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పువ్వుగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా తప్పకుండా తలకు హెల్మెట్ పెట్టుకొని వాహనం నడుపాలన్నారు. వయసు నిండని చిన్న పిల్లలు ద్విచక్ర వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదన్నారు. ప్రతి వాహనదారుడికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. అనంతరం గిర్నిబావి మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో నేషనల్ రోడ్డు సేఫ్టీ మాసం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, పోలీసులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలు

దుగ్గొండి, జనవరి 4, (ప్రభాతవార్త)

మండలంలోని గిర్నిబావిలో బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గం యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలను శనివారం తాడు రెజ్లింగ్, యూత్ ఫర్ స్వచ్ దుగ్గొండి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి పండ్లు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెజ్లింగ్ అసోసియేషన్ ఇల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ అసోసియేషన్, జిల్లా కార్యదర్శి యాదగిరి సుదాకర్, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, పాపం పోషాలు, బాబు, యూత్ ఫర్ స్వచ్ దుగ్గొండి కన్వీనర్ అంబరి రమేష్, దొనపాటి జనార్దన్‌రెడ్డి, శంకర్, తాడు అధ్యక్షుడు రామకృష్ణగౌడ్, కందికొండ రాజు, కక్కెర్ల ప్రమోద్, ఎండి.చాంద్‌పాషా, గుండెకారి రవికుమార్, రమేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాము

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

<u>*జనవరి 4, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*</u>

రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్.జిల్లాలో ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల సమర్థ నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేసి ప్రణాళిక బద్దంగా రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పిస్తూ, మనిషిలో సత్ప్రవర్తన, భయం రెండు అంశాల ద్వారా రహదారి భద్రత చర్యలు అమలు చేస్తామని కలెక్టర్ వివరించారు. శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రా క్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్టంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రవాణా అధికారి లక్ష్మీ సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.



## కొత్తకొండ దేవాలయ గా చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా .....!

**వివిధ నియోజకవర్గాల నుండి పాలక మండలి ఏర్పాటు...!**

<u>*భీమదేవరపల్లి జనవరి 4 ప్రభాతవార్త:*</u>



తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర దేవాలయ చైర్మన్ గా చంద్రశేఖ గుప్తా నియమితులైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియడం జరిగింది. వీరభద్ర దేవాలయ అభివృద్ధికి మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ తమ తండ్రిగారి పేరు మీద కుటుంబ సభ్యుల సొంత ఖర్చులతోకళ్యాణ మండపం ఏర్పాటు గుట్టపై ఉన్న దేవాలయ భక్తుల దర్శనార్థం మెట్ల ఏర్పాటు చేస్తూ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. దేవాలయ అభివృద్ధి కోసం హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న హుజురాబాద్, హనుమకొండ, జనగాం ,వర్ధన్నపేట, సిద్దిపేట్ నియోజకవర్గాల నుండి దేవాలయ ధర్మకర్తలను నియమిస్తున్నట్లు విశేషణ వర్గాల ద్వారా గుసగుసలుగా వినబడుతున్నాయి. దేవాలయ అభివృద్ధి చెందాలన్నా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రక్కన ఉన్న వివిధ నియోజకవర్గాల నుండి ధర్మకర్తల ఏర్పాటు చేయ డం వల్ల దేవాలయ విశిష్టత గురించి పలువురు తెలుసుకోవడం జరుగుతుందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

## దేవాదాయ మంత్రి కి ఆహ్వానం

<u>*భీమదేవరపల్లి జనవరి 4 ప్రభాతవార్త:*</u>

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను ఆలయ ఈవో



కిషన్ రావు అర్చకులుఆహ్వానించారు. శనివారం రోజున దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి పర్వదినాన జరిగే వీరభద్ర కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక తో ఈవో అర్చకులు ఆహ్వానించారు.

## జాతర పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం

<u>*భీమదేవరపల్లి జనవరి 4 ప్రభాతవార్త:*</u>

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర జాతర పోస్టర్ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. శనివారం రోజున హుస్నాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంక్రాంతి పర్వదినాన జరిగే వీరభద్ర జాతర ఈనెల 10 నుండి జనవరి17 వరకు జాతర పోస్టర్ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ వీరభద్రుని జాతరకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు దర్శించుకోవాలని ప్రభుత్వం తరఫున భక్తులకు అన్ని ఏర్పాట్లు సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. భక్తుల సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమీక్షా సమావేశం అధికారులతో నిర్వహించారని అన్నారు. సంక్రాంతి పర్వదినాన భక్తులు వీరభద్రుని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు కాంగ్రెస్ మహిళా నాయకురాలు మంజుల రెడ్డిఅర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# నాడు తండ్రి..నేడు కొడుకు మృత్యువాత

<u>*చెన్నారావుపేట, జనవరి 4, ప్రభాతవార్త*</u>

అనారోగ్యంతో పట్టుమని పక్షం రోజులు గడువక ముందే తండ్రి కొడుకులు మృత్యువాత చెందిన విషాధకర స

ంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో శనివారం నెలకొంది.స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.చెన్నారావుపేట గ్రామానికి చెందిన చిరుతం సాయిరాం(22) స్థానిక ముగ్ధుపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నారన్నారు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తు తేనెటీగలు దాడి చేయడంతో అనార్యోగానికి గురైయ్యారన్నారు.పరీక్షలు నిర్వహించగా క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయన్నారు.ఈ క్రమంలోనే మెరుగైన చికిత్స అందించిన ప్రయోజనం లేదన్నారు.దీంతో అరోగ్యం విషమించి శనివారం ఉదయం మృతి చెందరన్నారు.

**-12రోజుల క్రితం తండ్రి మృతి...**

కాగా సరిగ్గా 12 రోజుల క్రితం సాయిరాం తండ్రి చిరుతం సంపత్(45) మృతి చెందారన్నారు.సంపత్ తొలుత వీఆర్వోగా పనిచేశారు.అనంతరం ఆరెపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో విధులు నిర్వహిస్తున్నారు.ఇతనికి భార్య మాధవి, కుమారులు సాయిరాం, శివసాయిలు ఉన్నారు.కాగా పెద్ద కుమారుడు అనారోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో తండ్రి సంపత్ పక్షవాతానికి గురైయ్యారన్నారు.చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.

**-అలుముకున్న విషధఛాయాలు...**

కాగా కొద్ది రోజుల వ్యవధిలోనే తండ్రి కొడుకుల మృతి చెందడంతో గ్రామంలో విషదఛాయాలు అలుముకున్నాయి.ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయి పుట్టేడు దు:ఖంలో ఉన్న ఆ కుటుంబానికి సాయిరాం మృతి చెందడంతో తల్లి,సోదరుడు బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

**-పలువురి పరామర్శ...**



ఈ ఘటన పట్ల ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ విచారం వ్యక్తం చేసింది.ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు పులి దేవేందర్, దండు చిరంజీవి, చీకటి రాజు, రామకృష్ణ, హంస వెంకటేశ్వర్లు, వీరభద్రయ్య, మహేందర్, విజయ్, సంతోష్ తదితరులు మృత దేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వరుస మరణాలు ఎంతో బాధకరమని వీరి కుటుంబాన్ని ఆదుకునేందుకు తమవంతు కృషి ఉంటుందన్నారు.

# అంధుల మార్గనిర్ధేశకుడు లూయిస్ బ్రెయిలీ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

అంధుల మార్గనిర్ధేశకుడు లూయిస్ బ్రెయిలీ అని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి ఎన్.వసంత అన్నారు.కలెక్టరేట్‌లో లూయిస్ బ్రెయిలీ 216 జన్మదినోత్సవ వేడుకలను జిల్లా మహిళా శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా అధికారులు అంధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.నూతన సంవత్సరం సందర్భంగా దివ్యంగులతో అధికారులు కేక్‌ను కట్‌చేయించి దివ్యంగుల అంధులకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అంధులకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన బ్రెయిలీ లిపి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డిఆర్డీఓ మాట్లాడుతూ దివ్యాంగుల అంధులకు ప్రత్యేక లిపిని కనిపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మార్గనిర్ధేశకుడు లూయిస్ బ్రెయిలీఅని అన్నారు.లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకొని ప్రతిభావంతులుగా ఎదగాలని, విద్యలో రాణించి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు.దివ్యంగులు కోరిన విధంగా ఆసుపత్రులలో త్వరితగతిన వైద్యంఅందేలా చర్యలు తీసుకుంటామని, శాఖపరంగా సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ వేగవంతం చేస్తామని, ఉపకరణాలు, వాహనాలు, ల్యాప్‌టాప్‌లు అందేలా చూస్తామని, రుణాలమంజూరుకు కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారిణి ఫ్లోరెన్స్, ఉపవైద్యాధికారి రవీందర్ గౌడ్, జిల్లా బాలిక విద్యావిభాగం, గౌసియాబేగం, ఎన్.జి.ఓ. సాధిక్ అలీ, అంధదివ్యంగులు తదితరులు పాల్గొన్నారు.



# హక్కుల పరిరక్షణకోసం ఉద్యమాలు చేస్తాం

## - బ్రెయిలీ లిపిని ప్రభుత్వం విస్తృతపర్చాలి

## - ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్

**జనగామ టౌన్, జనవరి 4 ప్రభాతవార్త :**

అంధులు, పాక్షిక దృష్టిలోపం కలిగిన వారి హక్కుల పరిరక్షణకోసం ఉద్యమాలు చేస్తామని, అదేవిధంగా బ్రెయిలీ లిపిని ప్రభుత్వం విస్తృత పరానచలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ డిమాండ్‌చేశారు. జనగామ పట్టణంలోని జిల్లా ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ఎన్పిఆర్డి జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లూయిస్ బ్రెయిలీ 216వ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు బిట్ల గణేష్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ పాల్గొని మాట్లాడుతూ బ్రెయిలీ లిపి ఆరుచుక్కలను ఉపయోగించి అక్షరాలు, అంకెలను స్పర్శ ద్వారా తెలుసుకోవడానికి దోహదం చేస్తుందన్నారు. శాస్త్ర, సాంకేతికరంగంలో సైతం బ్రెయిలీలిపి అందుబాటులో ఉండడంద్వారా అనేకమంది అంధులు ఉన్నత విద్యావంతులు అవుతున్నారని తెలిపారు. దృష్టిలోపం ఉన్నవారు సమాజంలో అన్నిరంగాల్లో నిలదొక్కుకునేందుకు అందరికీ సమాన అవకాశాలు పొందేందుకు, విద్య, ఉపాధి, బావవ్యక్తీకరణ స్వేచ్ఛ, చదువుకోవడానికి బ్రెయిలీ లిపి ఉపయోగపడుతుందన్నారు. బ్రెయిలీ లిపిని విస్తృతపరచి అంధుల, పాక్షిక దృష్టిలోపం కలిగిన వారిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా అంధుల నైపుణ్యఅభివృద్ధి కోసం ఉన్నటువంటి (ఎన్.ఐ.వి.ఎచ్) నేషనల్ ఇన్స్టిట్యూషన్స్ రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నాయని అన్నారు. విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయకపోవడం ద్వారా తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అంధులు పాక్షిక దృష్టిలోపం కలిగిన విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు బ్రెయిలీలిపిలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం స్ఫూర్తికి భిన్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 51శాతం వైద్యుల ధ్రువీకరణ పత్రం (సదరం సర్టిఫికెట్) ఉంటేనే సంక్షేమపథకాలు అమలు చేస్తామని ప్రకటించి అంధులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవం స్ఫూర్తితో అంధులు, పాక్షిక దృష్టిలోపం కలిగినవారి హక్కులకోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మాలోతు రాజ్‌కుమార్, పట్టణ నాయకులు రావుల శ్రీనివాస్, సత్తయ్య, ఎండి. అన్వర్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## -వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా

**లింగాలఘణపురం, జనవరి 4 ప్రభాతవార్త :**

ప్రజలు అందించే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం లింగాల ఘణపురం పోలీస్‌స్టేషన్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ కు చేరుకున్న సీపీ అంబర్‌కిషోర్ ఝా కు పోలీస్ అధికారులు స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం సీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈసందర్భంగా పోలీస్‌శాఖ సిబ్బందికి మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితులఅరెస్ట్, కేసులదర్యాప్తు వివరాలు, రోడ్డుప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్‌లో పెండింగ్‌లో వున్న కేసుల వివరాలను సీపీ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశించారు. అనంతరం సీపీ అంబర్‌కిషోర్ ఝా మాట్లాడుతూ ప్రధానరోడ్డు మార్గంలో రోడ్డుప్రమాదాల నివారణకై రోడ్డుప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్‌బోర్డులను ఏర్పాటు చేయాలని, అలాగే దొంగతానాల నిర్వాంణకై ప్రత్యేకచర్యలు చేపట్టాలని. కేసుల దర్యాప్తు విషయం అలసత్వం వహించొద్దని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్‌స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గటుగానే పోలీసులు నీజాయితీతో పనిచేయాలని తెలిపారు. అనంతరం సీపీ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో డీసీపీ రాజమహేంద్రనాయక్, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీంశర్మ, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఐ శ్రవణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సీపీఎం పార్టీలో చేరికలు

**జనగామ రూరల్, జనవరి 4 ప్రభాతవార్త :**

జనగామ మండలం అడవికేశ్వపుర్ గ్రామం నుండి యూత్‌కాంగ్రెస్ నాయకులు బాధవత్ రవినాయక్ ఆధ్వర్యంలో పలువురు శనివారం సీపీఎం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం వారికి సీపీఎం పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం ధర్మభిక్షం మాట్లాడుతూ పేదలపక్షాన నిలబడి పోరాటం చేస్తుంది కేవలం సీపీఎంపార్టీ మాత్రమే నని అన్నారు. బడుగు వర్గాలకు భవిష్యత్‌లో సీపీఎం మాత్రమేఅని అన్నారు. సమసమాజ స్థాపన కోసం సీపీఎంపార్టీ ఎప్పుడు ముందు ఉంటుందని కొనియాడారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# సర్వాల నర్సింగరావునుప రామర్శించిన ఎమ్మెల్యే పల్లా

**జనగామ రూరల్, జనవరి 4 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా శామీర్‌పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్వాల



నర్సింగరావును జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల సర్వాల నర్సింగరావు సతీమణి లలిత మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి లలిత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నర్సింగరావు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాల్లో డ్రైవర్లకు అవగాహన

**జనగామ, జనవరి 4 ప్రభాతవార్త :**

జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాలు ఈనెల1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించబడుతాయని జనగామ జిల్లా రవాణాధికారి జీవీ శ్రీనివాస్‌గౌడ్




తెలిపారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా పరిధిలోని ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, బస్ డ్రైవర్లు, వివిధరకాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్స్‌పై అవగాహన, డ్రైవింగ్ నియమాలు, వాహనాలయొక్క సరైన పత్రాలు గురించి అలాగే "సడక్ సురక్ష అభియాన్ జాగ్రత్త" స్లోగన్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణాధికారి జీవి.శ్రీనివాస్‌గౌడ్ తోపాటు ఎఎంఐ మహేష్, కుమార్, కానిస్టేబుల్ వెంకటేష్, సమద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే

**పాలకుర్తి, జనవరి 4 ప్రభాతవార్త:**

పాలకుర్తి ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో డా. హనుమండ్ల రాజేందర్‌రెడ్డి జన్మదినవేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి ఆధ్వర్యంలో ఝాన్సీరెడ్డి, రాజేందర్‌రెడ్డి దంపతులు కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై రాజేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్యక్తిగత జీవితంలో, రాజకీయ జీవనంలో మరిన్ని విజయాలను సాధించాలని వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు అమలు చేయాలి

### -బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబు

**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

ఉద్యోగ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ అన్నారు.శనివారం వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడీలకు,ఆశలకు 18 వేల రూపాయల వేతనం ఇస్తామని,కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి రెగ్యులర్ చేస్తామని,ఆటో కార్మికులకు సంవత్సరానికి 12వేల రూపాయల భృతి ఇస్తామని మున్సిపల్ కార్మికులకు 21వేల వేతనం చెల్లిస్తామని ఇలా అనేక హామీలను ఇచ్చి సంవత్సర కాలం గడిచిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, ఆశాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు గుండెబోయిన కొమురయ్య, ఆశాల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల, అంగన్వాడీ రాష్ట్ర నాయకులు రామతార, విమల, శిరీష, రాధ యూనియన్ రాష్ట్ర నాయకులు నాయిని వేణు, పెరమాండ్ల రవి, బిఆర్‌టియు డివిజన్ నాయకులు తరిగొప్పుల రణధీర్ తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్ బిల్డింగును పరిశీలించిన పీసీసీ సభ్యులు

**నర్సంపేట,జనవరి 4, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణానికి చెందిన వల్లభనగర్ ఎస్సీ కాలనీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల శిథిలా వ్యవస్థకు చేరుకున్న కమ్యూనిటీ బిల్డింగును నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సూచన మేరకు శనివారం కమ్యూనిటీ బిల్డింగును టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మూడో వార్డులోని ఎస్సీ కాలనీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో శిథిలమైన కమ్యూనిటీ బిల్డింగ్ పట్టణ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీధర్‌తో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.కమ్యూనిటీ బిల్డింగ్ ప్లాస్టిక్,కాంపౌండ్, టాయిలెట్స్, కరెంట్‌కు దాదాపు 15లక్షల అంచనాలతో ఎస్టిమేషన్ వేయించడం జరిగిందని మిషన్ భగీరథ వల్ల వార్డులో పాడైన రోడ్లను వెంటనే నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈతో ఫోన్లో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు.ఎస్సీ కాలనీలో పాడైన రెండు బోరింగ్ పంపులను రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీరం భరత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, బీరం భాస్కర్‌రెడ్డి, మంచినీళ్ల నాగరాజు, అంగోతు బాలు, మంచినీళ్ల కృష్ణమూర్తి, సముద్రాల సదానందం, నాళ్ళం రవికిషన్, తాడబోయిన ప్రశాంత్ పాల్గొన్నారు.



## ప్రజల పక్షపాతి వార్త దినపత్రిక

### -ఎమ్మెల్యే మాధవరెడ్డి

**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

వార్త పత్రిక 28ఏళ్ల నుంచి ప్రజల చేతిలో పాశుపతాశ్రం ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొనియాడారు.శనివారం ఆయన 2025 వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచాలనాలకు మారుపేరైన వార్త ఎన్నో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉంటూ ఎంతో ఘనత సాధిస్తుందన్నారు.నిష్పక్షపాతానికి నిదర్శంగా ఉంటూ ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు.సమాజంలో జరుగుతున్న అవినీతి సామాజిక రుగ్మతలను వెలికితీసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న పాత్రికేయుల శ్రమ ఎంతో గొప్పదని కొనియాడారు.వార్త పత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ అగ్రభాగాన నిలవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, వార్త నర్సంపేట యూనిట్ విలేకరులు పాల్గొన్నారు.




## సివిల్ సప్లయి హమాలీల సమ్మె

### పట్టించుకోని సివిల్ సప్లయి కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వం

**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

నర్సంపేట మండలంలోని సివిల్ సప్లయి గోదాం ముందు శనివారం సివిల్ సప్లయి హమాలీ కార్మికుల సమ్మె 4వ రోజుకు చేరుకుంది.4వ రోజు సమ్మెలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పాల్గొని మోకాళ్లపై నిరసన తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయి హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందన్నారు.గతంలో సివిల్ సప్లయి కమిషనర్ కార్మికులతో ఒప్పుకున్న ప్రకారం జీవో అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు.పెరిగిన రెట్ల జీవో అమలు చేయకపోవడం వెనుక ఉన్న మతలబు కార్మికులకు అర్థం కావడం లేదన్నారు.రాష్ట్ర ప్రజలకు, విద్యార్థులకు, అంగన్వాడీ సెంటర్లకు,ఎండిఎం పిల్లలకు జరుగుతున్న ఇబ్బందులకు కారణం కమిషనర్ మరియు రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దామెర కృష్ణ, కొత్తగట్టు నరసింహం, బక్కెర కిషోర్, మాట్ల రవి, గొర్రె కుమారస్వామి, మహేందర్, వీరస్వామి, సాంబయ్య, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్

**చెన్నారావుపేట, జనవరి 4, ప్రభాతవార్త**

స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ జరగున్నాయి.ఈ మేరకు యువ కేంద్రం జిల్లా అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు ఈనెల 6, 7 తేదీలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించుటకు నెహ్రూ యువ కేంద్రం వరంగల్ జిల్లా అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు క్రీడలు యువకులకు వాలీబాల్ గ్రూప్ రన్నింగ్ షెటిల్ సింగిల్స్ పోటీలను నిర్వహించడం జరుగుతాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది.యువతులకు కబడ్డీ గ్రూప్ షటిల్ సింగిల్స్ రన్నింగ్ పోటీలను నిర్వహిస్తామన్నారు.18 నుండి 29 వయసు గల యువతి యువకులు పాల్గొనవచ్చు అన్నారు.ఈ అవకాశాన్ని నర్సంపేట, చెన్నారావుపేట మండల పరిధిలో యువతి యువకులు పాల్గొని గెలుపొందిన విన్నర్స్‌కి సర్టిఫికెట్ మెమెంటోను ఇవ్వడం జరుగుతుందన్నారు.కావున క్రీడాకారులు ఎన్రోల్మెంట్ చేసుకోవడానికి 9640881670, 7659071405, 9866241346 నెంబర్లు సంప్రదించాలని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వెంగళరావు తెలిపారు.

## ఉనికి చాటుకోవడానికే కవిత బీసీ నినాదం

**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

10 సంవత్సరాల పాలనలో బీసీలను విస్మరించిన కల్వకుంట్ల కుటుంబం నేడు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కల్వకుంట్ల కవిత ఉనికి చాటుకోవడానికి బీసీ నినాదంతో



ముందుకు వస్తుందని అమెను ఎవరు నమ్మకూడదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవి అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతికాలంలోనే బడ్జెట్‌లో బీసీ అభివృద్ధికి రూ.9200కోట్ల బడ్జెట్ కేటాయించిందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో బీసీ కులస్తులను, విద్యార్థులను విధ్వంసం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని మంజూరు చేసిందన్నారు.బీసీ జపంతో ముందుకు వస్తున్న కవిత మాయమాటలకు బీసీలు ఎవరు మోసపోకూడదని అన్నారు.నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బిఆర్ఎస్ హయాంలో బీసీలకు కేటాయిస్తే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆ పదవిని బీసీలకు దక్కకుండా 9 సంవత్సరాలు మోసం చేశారన్నారు.అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బీసీలకు చైర్మన్ పదవి కట్టబెట్టి న్యాయం చేశారన్నారు.బీసీలంటే ఎవరు చిన్నచూపు చూస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.

## కస్తూర్బా గురుకులంలో వైద్య శిబిరం

**చెన్నారావుపేట, జనవరి4 , ప్రభాతవార్త**

చెన్నారావుపేటలోని కస్తూర్బా గాంధీ గురుకులంలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి




ఆధ్వర్యంలో బాలికలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ సరోజ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్య పట్ల శ్రద్ధ చూపాలన్నారు.ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారన్నారు.అలాగే చలి తీవ్రత పెరిగినందున విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాంమేల్, సువార్త, సిబ్బంది సురేందర్, రాజకుమారి, దయాకుమారి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లంపల్లి కస్తూర్బాలో ఉచిత వైద్య శిబిరం

**దుగ్గొండి, జనవరి 4, ప్రభాతవార్త**

మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం దుగ్గొండి ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా డా.రాకేష్ 180మంది విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డా.భరత్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ రహిమాన్, ఏఎన్ఎం కోమల, ఆశాలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# ఇందిరా మహిళా శక్తితో సంచార చేపల విక్రయాలు

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సంచార చేపల విక్రయాలు చేపట్టనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో సంచార వాహనాన్ని మహిళాశక్తి సంఘాలకు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సంచార చేపల విక్రయానికి రూ.10లక్షల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈపథకం ద్వారా చేపల వ్యాపారం, తినడానికి తయారుగా ఉన్న చేపల ఉత్పత్తులు, విలువ పెంచే ఉత్పత్తుల తయారీ, చేపల ఆహార వ్యాపారం చేసుకోవడానికి లబ్దిదారుకు సంచార మత్స్య విక్రయ వాహనాలు లబ్దిదారునికి అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన చిగిరి మీనకు మూడు రోజుల పాటు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ శిక్షణ ఇచ్చి 60% సబ్సిడీతో సంచార మత్స్య విక్రయ వాహనం ఇవ్వడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి అవినాష్, డిర్డిఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్టులో విద్యార్థిని సిరి చందన ప్రతిభ

*చిట్యాల, జనవరి 4 (ప్రభాతవార్త) :*



మండలంలోని జూ కల్ హై స్కూల్ విద్యార్థిని కోరాండ్ల సిరి చందన జిల్లాస్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో అత్యంత ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు డిఇఓ రాజేందర్ తెలిపారు. ఈ మేరకు శనివారం విద్యార్థిని సిరి చందన ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని సిరి చందన ను అభినందించారు. సోషల్ ఉపాధ్యాయురాలు రూప శ్రీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

*చిట్యాల, జనవరి 4 (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర స్పెషల్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ చిట్యాల మండల శాఖ క్యాలెండర్ ను చిట్యాల మండల విద్యాశాఖాధికారి కొడెపాక రఘుపతి శని వారం ఆవిష్కరించారు. మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు బండి శ్రీనివాస్, సూదం సాంబమూర్తి ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఎంఈఓ రఘుపతి తో పాటు, జిల్లా కార్యదర్శి కుసునపు కిరణ్ కుమారులు ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో పి ఆర్ టి యు శాఖ ముందంజలో నిలిచిందని, సంగం చరిత్రను కిరణ్ కుమార్ వివరించారు. అనంతరం మండలంలోని చల్లగరిగ, జూకల్, చిట్యాల, జడలపేట, నైన్ పాక ఉన్నత పాఠశాలలతో పాటు పలు ప్రాథమిక పాఠశాలలో నూతన క్యాలెండర్లను ఉపాధ్యాయులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రూప్సీ రెడ్డి, కృష్ణ, వాసంతి, ఊర్మిళా రెడ్డి లతోపాటు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సాంబారు రామనారాయణ ,కూచనపల్లి శ్రీనివాస్ , గోవింద సత్య నారాయణ, రహీం పాషా, మోరిశెట్టి సుజాత,లింగయ్య , సదానందం మధు ,విజయశాంతి, బండి ప్రసాద్, గాజర్ల శ్రీనివాస్, స్వరూప రాణి, పల్లవి, పావని,లతోపాటు పాఠశాలలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

రేగొండ, జనవరి 4 ప్రభాతవార్త : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలనుభూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల కేంద్రానికి చెందిన గడ్డం కిషన్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని కోలపాక బిక్షపతి పరామర్శించి 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గడిపల్లికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మూల గుండ్ల విజేందర్ తండ్రి తిరుపతిరెడ్డి మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల కేంద్రాన్ని చెందిన బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

*రేగొండ, జనవరి 4 ప్రభాతవార్త :*



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. శనివారం మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మదన కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియలు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. రైతులు ధాన్యాన్ని సజావుగా విక్రయించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలను సమయానికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. 13963 మంది రైతుల నుండి 165. 65 కోట్ల రూపాయల విలువ చేసే 70, 541 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు 4.37 కోట్ల రూపాయల బోనస్ ను రైతులకు చెల్లించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, సహకార అధికారి వాలియా నాయక్ పాల్గొన్నారు.

## డ్రైవర్ అన్వర్ పాషాను యాజమాన్యం ఆదుకోవాలి

*గణపురం జనవరి 4 ప్రభాతవార్త*



మండలంలోని సింగరేణి ఓసీ3 లో బొగ్గు తరలిస్తున్న రెండు వాల్వో వాహనాలు శుక్రవారం ఢీకొనడంతో గణపురం మండల కేంద్రానికి చెందిన అన్వర్ పాషా ఓసి త్రీ లో వాహన డ్రైవర్ గా పని చేస్తున్నాడు ఈ క్రమంలో ఉదయం వాహనంలో బొగ్గు తరలిస్తుండగా పొగ మంచు కారణంగా పక్కకు నిలిపి ఉన్న మరొక వాహనాన్ని ఢీకొట్టడంతో అన్వర్ కు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన అన్వర్ భాషకు మెరుగైన వైద్యం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని అతనికి మెడికల్ ఖర్చు ఇన్సూరెన్స్ దగ్గరుండి ఇప్పించాలని డ్రైవర్ పూర్తిగా కోలుకునే వరకు అతనికి జీతభత్యాలు ఇప్పించాలని బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇంచార్జ్ ఐ ఎన్ టి యు సీ కోలా నాగేంద్రబాబు సింగరేణి యాజమాన్యాన్ని మరియు ఓసి త్రీ ఎస్ వి ఈ సి కాంట్రాక్టర్ రాఘవేంద్రరావు ను శనివారం కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో లేబర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## హమాలీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి

**నాలుగవ రోజుకు చేరిన నిరవధిక సమ్మె**

*చిట్యాల, జనవరి 4 (ప్రభాతవార్త):*



సివిల్ సప్లై హమాలీల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నేరెళ్ల ఓదేలు, మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీలకు పెంచిన రేట్లకు సంబంధించిన జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లై గోడౌన్ ఎదుట హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి నాలుగవ రోజుకు చేరింది. హమాలీలు చేపట్టిన సమ్మెకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఓదేలు, దొడ్డే శంకర్, కటుకూరి మొగిలి మద్దతుగా నిలిచారు. దశాబ్దాల కాలంగా ప్రభుత్వాలు హమాలీల శ్రమను దోచుకుంటున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రేట్ల జీవోను విడుదల చేసి చిత్తశుద్ధిని సాటుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. హమాలి కార్మికులు సరి గొమ్ముల సురేష్, ఆరేపల్లి సమ్మయ్య, గుర్రపు నరసయ్య, దాసారపు సాంబయ్య, శీలపాక నాగరాజు, ఆరేపల్లి ఎల్లయ్య, ఆరేపల్లి శ్రీనివాస్, ముత్యాల మధు, సరిగమ్ముల రాజేందర్, కట్కూరి కుమార్, జన్నె సుమన్, కటుకూరి శ్రీనివాస్, మోలుగూరి ఐలయ్య, ఆరేపల్లి వినోద తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ**

*చిట్యాల, జనవరి 4 (ప్రభాతవార్త) :*



రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందని , సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ లు సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు దుప్పట్లు, బెడ్ షీట్ల ను శనివారం వారు పంపిణీ చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ సుమలత అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం మిస్ చార్జీలను పెంచి, ఒకే మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తుందని చెప్పారు. విద్య, వైద్యాన్ని రెండు కళ్ళల చూస్తుందని గుర్తు చేశారు. విద్యార్థులకు విద్యావరంగా, అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, విద్యార్థులు ప్రభుత్వ, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, వాటి సహకారం కోసం కృషి చేస్తానని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారు. సమావేశంలో బిసి సంక్షేమ అధికారిని శైలజ, డీఈవో రాజేందర్, ఎంఈఓ రఘుపతి, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, తాసిల్దార్ హేమ, ఎంపీడీవో, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మాజీ జెడ్పిటిసిలు పులి తిరుపతిరెడ్డి, ఓ రం సమ్మయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, జిల్లా మండల నాయకులు కామి డీ రత్నాకర్ రెడ్డి, దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, బొట్ల రవి, సర్వ శరత్, ఆరకొండ కుమార్, పర్లపల్లి కుమార్, పుల్యూరి సతీష్, ఆరెపల్లి మల్లయ్య, గుండా రవీందర్, ఎండి రాజ్ మహమ్మద్, చిలుముల రాజమౌళి, పూర్ణ చందర్ రావు, గజ్జి రవి, మార్కండేయ, అల్లం రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

# రోడ్డు ప్రమాధాల నివారణకు పటిష్ట చర్యలు

**-వీడియో కాన్ఫరెన్స్‌లో**

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

*మహబూబాబాద్,జనవరి4,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో రోడ్డు ప్రమాధాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర బిసి, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైద్రాబాద్ నుండి ఏర్పాటు చేసిన వీడియో కాన్పరెన్స్‌లో రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్‌తో కలసి జిల్లాల కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేంద్రప్రభుత్వం రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించేదని దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రతా మాసోత్సవం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రతా ప్రమాణాలపై వేడుకలు జరుగాలన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన పెంచేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించాలన్నారు. రవాణశాఖ, పోలీస్‌శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డుభద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. భారీ తుఫానులు, వరదల, రోగాల కంటే రోడ్డుప్రమాధంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని రోడ్డు ప్రమాధాల నివారణకు అందరం కలసి పనిచేయాలని తెలిపారు. ప్రతి పాఠశాల పరిసరాల్లో ఎటువంటి ప్రమాధాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాల న్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగేలా చూడాలన్నా రు. రోడ్లుభవనాల శాఖ, పంచాయతీరోడ్డు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణశాఖ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్ కకన్, అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి, రోడ్లుభవనాల శాఖ ఈఈ భీమ్లానాయక్, రవాణాశాఖ అధికారి జైపాల్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింహస్వామి, డిఈవో రవందర్‌రెడ్డి ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బహిష్కృత నేత నుండి జర్నలిస్టుకు బెదిరింపులు

*బయ్యారం,జనవరి4,ప్రభాతవార్త:*

మండలంలోని బాలాజిపేట కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోడి శ్రీనివాస్ ఆ శాఖకు సంబందించిన బత్తిని రామ్మూర్తి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని అతని పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు పత్రికా ముఖంగా ప్రకటించారు. ఈ వార్త రాసినందున పల్లెవాణి మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వినయ్‌ను బహిష్కృత నేత బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ వృత్తిని అవమానిస్తున్నాడని స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినయ్ పిర్యాదు చేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు బహిరంగ ప్రకటన ద్వారా జర్నలిస్టులకు సమాచారం తెలుపడంతో జర్నలిస్ట్‌గా తన విధి నిర్వర్తించానని చెప్పినా వినకుండా తనను దూషించాడని ఆవేదన వ్యక్తం చేశాడు. సోషల్ మీడియాలో వార్తలు పెడుతున్నావు, నా గురించి వార్తలు రాస్తావా అని బెదిరించడంపై తోటి జర్నలిస్టులు ఆ నాయకునిపై మండిపడ్డారు.

## యువతకు స్పూర్తిదాయకం స్వామి వివేకానంద

*మహబూబాబాద్,జనవరి4,ప్రభాతవార్త:*



నేటి యువతకు స్వామి వివేకానంద స్పూర్తిదాయకమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుల అన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివేకానందుడు చూసించిన ప్రతి మార్గం దేశ హితం కోసమే అన్నారు. వారి బోధనలు యువతలో దేశభక్తిని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా చేశాయన్నారు. వారి అడుగుజాడల్లో నడిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాని యువతకు సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డు గ్రహిత స్వప్న

*మరిపెడ,జనవరి4,ప్రభాతవార్త:*

మున్సిపాలిటి పరిధిలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బొమ్మెర స్వప్నకు సావిత్రిబాయిపూలే రాష్ట్రస్థాయి అవార్డు వరించింది. హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో మెడల్‌తో పాటు సర్టిఫికెట్ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల అధ్యాపక బృందం, సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయులు నెహ్రు, ప్రకాష్, శౌరి, రమేష్‌రెడ్డి, ప్రసాదరావు, సారయ్య, జహిదాబేగం, సురేష్, అనిత, సుధ, మంజుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*మహబూబాబాద్,జనవరి4,ప్రభాతవార్త:*




బాలల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సురేష్, జూనియర్ సివిల్ జడ్జి తిరుపతిలు అన్నారు. శనివారం పారాలీగల్ వాలంటీర్లు, ప్యానల్ అడ్వకేట్స్, బాలరక్షాభవన్‌కు చెందిన కమిటి సభ్యులు, చిల్డ్రన్ హోమ్ నిర్వహకుల చేత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో చిన్నపిల్లల మనస్తత్వం, వారి ఎదుగదలలో ఎదుర్కొనె ఇబ్బందులు తనంతరం తప్పుదోవ పట్టడం, క్రిమినల్ కేసుల్లో నేరస్తులుగా మిగిలిపోవడం, జువైనల్ హోమ్‌లో చేరడం, చదువు కొనసాగింపు తదితర కార్యక్రమాలపై పిల్లల్ని ఏ విధంగా ఆదుకోవాలి, వారిని ఏ విధంగా ఆదుకోవాలి, ఎలాంటి రక్షణ కార్యక్రమాలు ఇప్పించాలనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా జిల్లా కోర్టుకు చెందిన అడ్వకేట్ చెన్న మల్లారెడ్డి, బాలుర చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ సునిల్, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ అశోక్, దాసరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజి జయంతిని విజయవంతం చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి4,ప్రభాతవార్త:*



ఈ నెల 23న నేతాజి జయంతి జాతీయ పరాక్రమ్ దివాస్‌ను ఘనంగా నిర్వహించాలని నేతాజి సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. శనివారం సేవాసమితి సభ్యులతో కలసి మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డిని కలసి ఈ నెల 23న నేతాజి జయంతి సందర్భంగా విగ్రహానికి రంగులు, మెట్లు, జెండా గద్దె నిర్మించాలని కోరారు. సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, కన్వీనర్ బోనగిరి లక్ష్మినారాయణ, సామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటి చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

*బయ్యారం,జనవరి4,ప్రభాతవార్త:*



బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గత మూడు రోజులుగా ఈపాస్ మిషన్ సర్వర్ పనిచేయక రైతులు యూరియా తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఈ పాస్ మిషన్‌లో ఆధార్ ఎంటర్ చేస్తే ఎరువులు ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ రైతులు ఇబ్బందులు పడకూడదని సంబందత వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు ఎరువుల పంపిణి చేసేలా చేశారు. దీంతో రైతులు వారి ఆధార్‌కార్డులను ఇచ్చి మాన్యువల్ బిల్లులు ఇచ్చి ఎరువులను తీసుకెళ్లారు. ఎరువుల పంపిణికి ఎలాంటి ఆటంకం కలుగకుండా చేసిన సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

*బయ్యారం,జనవరి4,ప్రభాతవార్త:*



మండలంలోని ముత్యాలమ్మగూడెం నుండి బయ్యారం మెయిన్‌రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న సందర్భంగా శనివారం ఆర్‌అండ్‌బి డిఈ, ఏఈ ఇతర సిబ్బంది రోడ్డు విస్తరణకు అడ్డంకులు ఎక్కడెక్కడ ఉన్నాయో పిహెచ్‌సి, ఎస్సి కాలనీ, యూనియన్ బ్యాంకు మీదుగా కొలతలతో మార్కింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు పనుల్లో భాగంగా ప్రస్తుతం 12అడుగుల వేడల్పు ఉండగా 40అడుగులకు విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రధాన కూడలి సెంటర్‌లో రోడ్డు 50అడుగుల వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్నట్లు డిఈ శ్యామ్ తెలిపారు. ఎఈ అనిల్, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి, వీరబోయిన సంపత్, పగడాల శ్రీనివాస్, సూరం సుధాకర్‌రెడ్డి, మంద నాగరాజు, నర్సయ్య, వీరస్వామి, ఉపేందర్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

*మహబూబాబాద్ రూరల్,జనవరి4,ప్రభాతవార్త:*

పిఆర్‌టియు టిఎస్ మహబూబాబాద్ మండలశాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల అధ్యక్షుడు భూక్య రామోజినాయక్ స్థానిక ఆశ్రమ బాలికల పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఆర్‌టిల సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరానికై కృషిచేస్తానన్నట్లు తెలిపారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పుల నాగరాజు, బాలాజి, హన్మంతు, సుగుణ, జమున, జయమ్మ, రవి, బాలు, శ్రీను, రజిత, దేవేందర్, శ్రీనివాస్, సుశీల, వినోద, శారధ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా నాయకుడు మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు,జనవరి 4,ప్రభాతవార్త



పదవి ఉన్నా,లేకున్నా నిత్యం కార్మిక,కర్షక,దళిత,గిరిజన బడుగు వర్గాల ప్రజా సంక్షేమం కోసం పాటుపడే కృషివలుడు,మహబూబాద్ జిల్లా కేంద్రం అభివృద్ధి ప్రధాత మాజీ మహబూబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్‌నాయక్ అని మాజీ ఎంపిటీసీ ఫోరం మండల అధ్యక్షులు, మండలంలోని ఎర్రబెల్లిగూడెం ఎంపిటీసీ బత్తిని అనీల్ కొనియాడారు. శనివారం మాజీ ఎమ్మెల్యే స్వగ్రామం ఊకల్లులోని ఫాం హౌజ్‌లో కలుసుకుని నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినట్లు అనీల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తనతోపాటు తన కుమారుడు స్వామి,బత్తిని సుధాకర్‌రావు తదితరులున్నట్లు తెలిపారు.

## మా భూములకు పట్టాలు ఇవ్వండి

ఇనుగుర్తి,జనవరి 4,ప్రభాతవార్త



సర్వే నెంబర్ 130లో ఉన్నటువంటి మా భూములను మాకే ఇవ్వండని కోరుతూ శనివారం కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డా. మురళినాయక్ మండల కేంద్రంలో వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.... చిన్ననాగారం,మర్రికుంట తండా,మీట్యాతండాకు బిసి,దళిత, గిరిజనులకు చెందిన రైతులు అసర్వే నెంబర్‌లో గత 50సంవత్సరాల నుండి సాగుచేసుకుంటూ వస్తున్నారని,దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వీరికి పట్టాలు అందించడంతో బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు కూడ తీసుకున్నారని,ఐతే బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి అట్టి భూములకు పట్టాలు రద్దుచేస్తూ అటవీ భూములుగా చూపించి రైతులకు అన్యాయం చేశారని ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే మురళినాయక్ అర్హులైన ప్రతి రైతుకు పట్టాలు అందించే విధంగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుగులోతు సుందర్,బానోతు దేశ్య,కొయ్యేడి యాకాంతం,భూక్య సోములుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇనుగుర్తి,జనవరి 4,ప్రభాతవార్త



మండల కేంద్రంలో కొమ్మనబోయిన ఐలయ్య గత కొద్ది రోజుల క్రితం మృతి చెందగా ఐలయ్య 10వ తరగతి స్నేహితులు కూతురు పేరుమీద రూ.20వేలను ఆర్థిక సహాయం అందచేసి,పోస్టాఫీసులో జమచేసి సంబందిత పత్రాలను భార్య వినోద,కూతురు నిక్షితకు అందచేశారు.ఈ కార్యక్రమంలో వడ్డెపల్లి సదానందం,మట్టపల్లి అశోక్,సుంకరి శివ,గాదుదల లింగయ్య,సంతోష్,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి దర్శించుకున్న అర్డీఓ

నర్సింహులపేట,జనవరి 4, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామిని తొర్రూరు అర్డీఓ గణేష్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట తహశీల్దార్ నాగరాజు,డిటి సంజీవ,అర్ఐ తదితరులున్నారు.



# అధికారుల నిర్లక్ష్యం

### కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలు మాయం

### న్యాయం చేయాలంటున్న రైతు

తొర్రూరు,జనవరి 4, ప్రభాతవార్త



తొర్రూరు పిఎసిఎస్ పరిధిలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రం అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని గుర్తూరు గ్రామం కాంటాలు పెట్టి నిల్వచేసిన ధాన్యం బస్తాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించగ సంబందిత రైతు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బాదిత రైతు వేర్పుల సాయిలు తన పొలంలో పండిన వరిధాన్యంను గత 22న తీసుకురాగ,31న 235 బస్తాలు కాంటావేసి నిల్వం ఉంచారు.ఈ నెల 2వ తేదినా గుర్తు తెలియని వ్యక్తులు నిల్వ చేసిన బస్తాల్లోనుండి 51 బస్తాలను దొంగిలించారు.ఈ విషయమై కొనుగోలు కేంద్రం నిర్వహుకులతోపాటు స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**న్యాయం జరిగేలా చూస్తాం :**

**సహకార సొసైటీ కొనుగోలు కేంద్రం ఆడిటర్ ఆనంద్ బాబు**

రైతు తమకు సమాచారం ఇచ్చిన వెంటనే గుర్తూరు కొనుగోలు కేంద్రంను పరిశీలించడంతోపాటు సంబంధిత రైతు సాయిలుతో విషయాలు తెలుసుకున్నామని,ఈ విషయాలను తమ సమక్షంలో నేరుగా రైతు డిసిఓ వెంకటేశ్వర్‌రావుకు పోన్లో సమాచారం ఇచ్చారని,రైతుకు న్యాయం జరిగేలా తప్పకుండా చూస్తామని హామీ ఇచ్చారు.అదే విదంగా శనివారం మండలంలోని చింతలపల్లి, చీకటాయపాలెం, చెర్లపాలేం, వెంకటాపురం,ఖానాపురం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం పూర్తి ఐనందున సంబందిత సెంటర్లను మూసివేస్తున్నట్లు తెలిపారు.

## న్యాయ విజ్ఞాన సేవలు వినియోగించుకోవాలి

నర్సింహులపేట,జనవరి 4, ప్రభాతవార్త




న్యాయ విజ్ఞాన సేవలను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు జడ్జి మట్ట సరిత అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమేచ మాట్లాడుతూ...విద్యార్థులు దేశ పురోగతికి మాణిక్యాలు కావాలని,ఈ సదస్సుల ద్వార నిరక్షరాస్యులు,వెనుకబడిన వర్గాలు,విద్యార్థులకు చట్టాలపై అవగాహణ కలుగుతుందని భావిస్తున్నామన్నారు.మహిళలపై జరుగుతున్న అన్యాయాలను,అరాచకాలను,లైంగిక వేదింపులు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడుల్లో చట్టాలు కల్పిస్తున్న రక్షణ,కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల వ్యవస్థల గురించి తెలిపారు.చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడితే 20ఏండ్లు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సురేష్,పాఠశాల ప్రిన్సిపాల్ నర్సి రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి, జనవరి04, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 11 కేవి రాంనగర్ ఫీడర్‌పై మరమ్మత్తులు ఆదివారం చేయనున్నట్లు విద్యుత్ ఏఈ విశ్వాస్‌రెడ్డి శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మరమ్మత్తుల కారణంగా రెడ్డికాలనీ, ఎల్‌బినగర్, బస్టాండ్ రోడ్, సుభాస్‌కాలనీ, రాంనగర్, లక్ష్మినగర్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# తొర్రూరు వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి

టేకుమట్ల జనవరి 4 ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సాధిస్తుంది, ప్రభుత్వానికి విద్య, వైద్య రంగాలు రెండు కళ్ళుగా భావించి అతిక ప్రాధాన్యత ఇస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు టేకుమట్ల మండలంలోని కస్తూరిబాయి గాంధీ పాఠశాలలో విద్యార్థులకు బ్లాంకెట్స్, బెడ్ షీట్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్యపై ప్రత్యేక దృష్టి సాధిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో మెస్, డైట్ చార్జీలు పెంచలేదని ఎద్దేవా చేశారు. చార్జీలు పెంచిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సక్రమంగా చదివినయం చేసుకొని విద్యార్థులు ఉద్యోగాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి శైలజ, తాసిల్దార్ విజయలక్ష్మి,ఎంపీడీవో అనిత, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్,కస్తూర్బాయ్ ఎస్ఓ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే.

చిట్యాల, జనవరి 4 ప్రభాతవార్త ;



మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన తిప్పని అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి , 50 కిలోల బియ్యం పంపిణీ చేసి, రూ 4వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు చెక్క సాంబయ్య మరణించగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ 4 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే గ్రామానికి చెందిన ఎండి సన్నీ ప్రమాదవశాత్తు గాయపడగా పరామర్శించి రూ 4 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, నాయకులు పిట్ట సురేష్ బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు సాదరాజు, మాజీ డైరెక్టర్ హైమత్ పాషా, నాయకులు వలబోజు నరేష్, పప్పు శ్రీనివాస్, ఎండి రఫీ, రాములు, మనోహర్, రాజేష్, రాజు, దేవేందర్, యశ్వంత్, శ్రీనివాస్, రాకేష్ తదితరులు ఉన్నారు.

## క్రీడాకారున్ని అభినందించిన ఉద్యోగులు

భూపాలపల్లి, జనవరి04, ప్రభాతవార్త

కోలిండియా స్థాయి షటిల్ పోటీలు బిలాస్‌పూర్‌లో జరుగగా భూపాలపల్లి ఎస్అండ్‌పీసీ క్రీడాకారుడు వేముల ఓదెలు సింగిల్స్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా శనివారం తోటి ఉద్యోగులు వేముల ఓదెలును ఘనంగా సన్మానించి అభినందించారు.

# జనవరి 9న డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి



కొత్తగూడ జనవరి 4 ప్రభాత వార్త :

దేశవ్యాప్తంగా రైతాంగ ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 9న డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలని,అఖిలభారత యునైటెడ్ రైతు సంఘం (ఏఐయు కె ఎస్) మహబూబాబాద్ జిల్లా కోశాధికారి గొంది సమ్మయ్య అన్నారు. రైతు సంఘం ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శని వారం మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు పై నేడు పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ రైతు పంట కు గిట్టుబాటు ధర చట్టం చేయడంలో విఫలమైనాడని ఆరోపించారు. ఢిల్లీ రైతాంగ మహత్తర పోరాట తర్వాత ఉపసంహరించుకున్న నల్ల చట్టాలను దొడ్డిదారిలో అమలకు పూనుకోవటం దేశ రైతాంగాన్ని అవమానపరచటమేనని అన్నారు.ఈ పోరాటంలో 125 మంది రైతులు అమరులైనారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సాగు భూములకు రైతు భరోసా ఇవ్వాలని, సమగ్ర రుణమాఫీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు 200 రోజులు నిర్వహిస్తూ రోజుకు ఆరువందల వేతనం అందించాల ఆయన అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం సమగ్రంగా అమలు చేస్తూ పోడు భూములకు పట్టాలిఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని,10 ఎకరాల సాగు రైతులందరికీ ఇవ్వాలని ఆయన అన్నారు.డిమాండ్ డే ను విస్తృతంగా ప్రచారం చేసి 9న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు కంగాల పాపయ్య, ముద్దరిబోయిన కొమ్మాలు ఐత శ్రీరాములు గట్టి కొమ్మలు వెంకన్న,రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



గూడూరు, జనవరి 4, ప్రభాతవార్త

సమగ్ర అభివృద్దే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని మచ్చర్ల గ్రామంలో శనివారం ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరు చేసిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గూడూరు మండలానికి నూతనంగా కేటాయించిన అంబులెన్స్‌లను స్థానిక సిహెచ్‌సి ప్రాంగణంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకొని గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు ప్రభుత్వ కృషి చేస్తున్నదన్నారు. ఆపద సమయంలో ప్రజల అవసరాల కొరకు అందుబాటులో ఉంచుతున్న 108, 102 అంబులెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అంతకు ముందు మండలంలోని బొద్దుగొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు సేకరిస్తున్న ప్రభుత్వ భూమిని ఎమ్మెల్యే అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో డిఎంహెచ్ఓ మురళీధర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రమీలరావు, తహసిల్దార్ స్వేత, వైద్యాధికారిణి యమున, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు ఆ పార్టీ జిల్లా, మండల నాయకులు ఎం రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, బీరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, 108 జిల్లా మేనేజర్ మహేష్, సిబ్బంది బుచ్చన్న, హనుమంతు, శ్రీను, లలిత, అనిల్, ప్రశాంత్, శ్రీకాంత్, లెనిన్, రాజుకుమార్, నాగరాజు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు ఆందోళనకు గురికావద్దు



గూడూరు, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలోని ఎజెన్సీ గ్రామాలకు చెందిన ఆదివాసీలు ఎలాంటి అభద్రతాభావానికి, ఆందోళనకు గురికావద్దని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వర్‌రావు అన్నారు. గూడూరులో శనివారం నిర్వహించిన తుడుందెబ్బ నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు ద్వారా గుర్తించిన షెడ్యూల్డు గిరిజన గ్రామాలను ఆ జాబితా నుండి తొలిగించడం ఎవరి వల్ల కాదని, రాజ్యాంగ హక్కులను హరించే హక్కు ఎవరికి లేదని అన్నారు. ఆదివాసీ చట్టాలు, జిఓలను పకడ్బందిగా అమలు చేయించుకునే దిశగా ఆదివాసీలు పోరాటాలకు సిద్దం కావాలన్నారు. కోర్టుల ద్వారా ఉత్పన్నమయ్యే న్యాయ పరమైన సమస్యలను ఎదుర్కొనేందుకు ఆదివాసీ అడ్వకేట్లతో ఒక లీగల్ అడ్వయిజరీ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవిశ్యత్తు కార్యాచరణను మరో రెండు రోజుల్లో రూపొందించడం జరుగుతుందని, తుడుందెబ్బ పిలుపునిచ్చే అన్ని పోరాటాలకు ఆదివాసీలు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో బొల్లి సారయ్య, కొట్టె ముఖర్జి, తాటి సునిల్, కొట్టెం వజ్జయ్య, పూనెం యాకయ్య, పడిగె మంగయ్య, బత్తుల రామయ్య, ఈసం మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం, జనవరి 4, ప్రభాతవార్త

సివిల్ సప్లయ్ కార్పోరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఏఐటియుసి అనుబంధ సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఆద్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ హమాలి కార్మికుల నూతన రేట్లు పెంచి జివోను అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా పంపిణి వ్యవస్థల ద్వారా సరుకులను సకాలంలో అందజేయడంలో హమాలీలు కీలక పాత్ర వహిస్తున్నారన్నారు. హమాలి కార్మికకులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎగుమతి, దిగుమతి రేట్లు పెరగాల్సి ఉండగా గత రెండు నెలల క్రితం రేట్లు పెంపుదలపై చర్చ జరిపి రాష్ట్ర ప్రభుత్వం రేట్లు పెంచుతామని హామీ ఇచ్చింది కానీ దానికి సంబంధించిన జిఓను, నూతన రేట్లను నేటికి అమలు చేయలేదని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దానిని పట్టించుకోవడం లేదన్నారు. సివిల్ సప్లయ్స్ హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, దిగిపోయిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మడత నారాయణ, దాసరి సాయిలు, వడ్డేబోయిన లక్ష్మినర్సయ్య, రాజు, యాకయ్య, శ్రీను, వెంకన్న, రమేష్, గణేష్ పాల్గొన్నారు.






## రాంపూర్ అటవీ ప్రాంతంలో పులి ఆనవాళ్లు గుర్తించిన డీ ఫ్ వో

కొత్తగూడ జనవరి 4 ప్రభాత వార్త :



గత కొన్ని రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పులి కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో తాజాగా శనివారం నాడు మండలంలోని రాంపూర్ అటవీ ప్రాంతంలో జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్, ఎఫ్డిఓ చంద్ర శేఖర్ , కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వజహత్ లు కలిసి పులి ఆనవాళ్ళ కొరకు అటవీ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తుండంగా, రాంపూర్ అటవీ ప్రాంతంలోని మగ పులి ఆనవాళ్ళను మరోసారి కనుక్కోవడం జరిగిందన్నారు.తాజాగా శుక్రవారం గుర్తించిన ఆనవాళ్ళ ఆధారంగా మగ పులి అని అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు.ప్రస్తుతం పులి కన్న గండి కామారం గుండాల వైపు, లేదా ములుగు నర్సంపేట ప్రాంతాల్లో ఉన్నట్లు అనుమానం వ్యక్తపరుస్తున్నారు. కొత్తగూడ రేంజ్ పరిధిలోని అధికారులు ఎప్పటికప్పుడు, టీంల వారిగా ఏర్పాటు చేసుకొని పులి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డీ ఎఫ్ ఓ విశాల్ అధికారులకు ఆదేశించారు.

## డైరీ కాలెండర్ 2025 ఆవిష్కరణ

కొత్తగూడ జనవరి 4 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా టీఎస్ యుటిఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ శనివారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ..జిల్లా కార్యదర్శి ఈసం నరసింహ రావు, మండల అధ్యక్షులు పూణెం రాంచందర్,ప్రధాన కార్యదర్శి బోడ.మంగీలాల్ గంగారం మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సువర్ణపాక సమ్మయ్య సంఘ సీనియర్ నాయకులు మల్కం వీరస్వామి పున్నం కొమురయ్య ,చుంచ శ్రీనివాస్ ,ని.నారాయణ, జు.సుభాష్,గి. శ్రీరాములు,జు. శ్రీరాములు, మంగీలాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

గూడూరు, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోని దొరవారితిమ్మాపురం గ్రామ పరిధిలో అక్కడి రైతులు సాగు చేస్తున్న పంటలను మండల వ్యవసాయాధికారి ఎండి అబ్దుల్‌మాలిక్ శనివారం పరిశీలించారు. ఆ గ్రామ శివారులో యాసంగి సాగుకు పోసిన నారు మడులను అదే విధంగా మక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో నారుమడిలో జింకుధాతు లోపం ఏర్పడే అవకాశం ఉందని రైతులకు సూచించిన ఎఓ దాని నివారణకు పాటించాల్సిన యాజమాన్య పద్దతులను వారికి వివరించారు. జింక్ సల్ఫేట్‌ను నీటిలో కలిపి పిచికారి చేస్తే ఈ సమస్య నుండి బయటపడవచ్చన్నారు. నాటు వేసిన వరికి కాండం తొలుచు పురుగు ఆశిస్తే క్లోరాంట్రనిలిప్రోల్ 0.4 ఎంజి గుళికలను పొలంలో వేసుకోవాలని కోరారు. మక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఆశిస్తే ఎకరానికి పది చొప్పున లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, వేపనూనెను నీటితో కలిపి పిచికారి చేయాలని, ఒకవేళ పురుగు ఉధృతి అధికంగా ఉంటే క్లోరాంట్రనిలిప్రోల్ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ నిటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఎఓ వెంట ఎఇఓ వినయ్‌కుమార్ క్షేత్ర సందర్శనలో పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

## -రాష్ట్ర బీసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతిఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నంప్రభాకర్ తెలిపారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్‌తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నంప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డుభద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతీశాఖను భాగస్వామ్యంచేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోడ్డుభద్రత ప్రమాణాలపై వేడుకలు ప్రతీగ్రామంలో జరగాలన్నారు. పిల్లల్లో రోడ్డుభద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల హెడ్‌క్వార్టర్‌లో భారీర్యాలీ చేపట్టాలన్నారు. ఆర్‌బీ, పంచాయతీరాజ్‌శాఖ తమపరిధిలో రోడ్ భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలన్నారు. రవాణా శాఖ,




పోలీస్‌శాఖ, విద్యాశాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్‌లో కూడా పెట్టెలా చూస్తామన్నారు. రోడ్డుభద్రత నియమాలను పాటించనివారి లైసెన్స్ రద్దుచేసి భవిష్యత్తులోజారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తు న్నామని, ప్రతీఒక్కరు నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. రోడ్డుభద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగంవల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్రవాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికులసంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులుపెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రవాణాశాఖ అధికారులు రోడ్ భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్‌చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, నాణ్యత అంశంలో ఎక్కడ రాజీఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాలశాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతీఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్‌సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీపాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్‌రూల్స్‌పై అవగాహన ఉండాలన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్‌లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలన్నారు. రోడ్లుభవనాలశాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణాశాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

*జనగామ టౌన్, జనవరి 4 ప్రభాతవార్త :*



ఈవీఎం గోదాంకు భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌భాషా ఎన్నికలసంఘం మార్గదర్శకాల ప్రకారం జనగామ సమగ్ర జిల్లాకార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, మంటలనియంత్రణ పద్ధతులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో గోపిరాం, హుస్సేన్ జనగామ తహసీల్దార్, సహాయ అధికారి కలెక్టర్ కార్యాలయం, అధికారి (సూపరింటెండెంట్) ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ హైవే ల్యాండ్ ఎక్విజేషన్ పనులపై సమీక్ష

*జనవరి 4 ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*



జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం నిర్వహించిన నేషనల్ హైవే ల్యాండ్ ఎక్విజేషన్ పనులపై ఏర్పాటు చేసిన స మీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ డివిజన్ నుండి గీసుకొండ సంగెం, పర్వతగిరిలో మరియు నర్సంపేట డివిజన్ నుండి నెక్కొండ మండలాల లో నిర్వహించే జరిగే నేషనల్ హైవే పనులు నెల రోజుల్లో పూర్తి కావాలని సంబంధిత మండలాల తహసీల్దార్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి, సంబంధిత మండలాల తహసీల్దార్లు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేడు కాలుష్య రహిత బస్సుల ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు

*జనవరి 4, ప్రభాత వార్త బాలసముద్రం :*

గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న కాలుష్య రహిత విద్యుత్ బస్సుల ప్రారంభోత్సవం ఎట్టకేలకు నేడు ప్రారంభం కానున్నాయి అసెంబ్లీ సమావేశాలు మంత్రుల సమయాలు కుదరకపోవడంతో గత కొంతకాలంగా వాయిదా పడుతూ వచ్చాయి ఇప్పటికే వరంగల్ టు డిపో కి మొత్తం 112 బస్సులు రాగా 74 బస్సులకు ఆర్టీవో పర్మిషన్ ఇచ్చినట్లు తెలుస్తుంది. మొదటి విడతగా నేడు 34 బస్సులతో ప్రారంభం కానున్నాయి, మొదటి విడత బస్సులు హైదరాబాద్ రూట్ లో నడపనున్నట్లు తెలుస్తోంది, మిగిలిన బస్సులు రెండు మూడు రోజుల్లో వివిధ రూట్లలో నడపనున్నట్లు తెలుస్తోంది. సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్ప్రెస్ బస్సులను హైదరాబాద్ రూట్‌లో నడప నుండగా, నిజామాబాద్, ఖమ్మం, మంగపేట, ఎటునాగారం. కాళేశ్వరం రూటులో ఎక్స్ప్రెస్ బస్సులు మాత్రమే నడపను న్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి సీతక్క, కొండ సురేఖ, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, శాసనమండలి సభ్యులు ఎస్ మధుసూదనా చారి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏ నర్సిరెడ్డి, తీన్మార్ మల్లన్న, బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ పాడి కౌశిక్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద, పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, మున్సిపల్ కమిష నర్ అశ్విని తానాజీ వాకాడే లతోపాటు ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముని శేఖర్, కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్ తదితరులు నేడు హనుమకొండ బస్టాండ్ సమీపంలోని హయగ్రీవ చారి కాంపౌండ్‌లో ఏర్పాటుచేసిన ఎలక్ట్రికల్ బస్సుల ప్రారంభోత్సవానికి రాను న్నారు. వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను డిప్యూటీ రీజినల్ మేనేజర్లు కేశరాజు భాను కిరణ్, మాధవరావు, ఈఈ భాస్కర్, డిపో మేనేజర్లు ధరమ్ సింగ్, మోహన్రావు, జ్యోత్స్న, హరిచంద్ర లతోపాటు సూపర్వైజర్లు, సెక్యూరిటీ సెక్యూరిటీ సిబ్బంది ప్రారంభోత్సవ ఏర్పాట్ల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలతో ఎంతో మేలు

## -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## -అంగన్‌వాడీ నుండే బాల్యం బలోపేతం

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ



*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

మహిళాభివృద్ధికి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు మరియు అంగన్ ప్రీ స్కూలు పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ



కార్యక్రమం శనివారం ఐడిఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని పిల్లలకు పరికరాలు మరియు దుస్తులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అంగన్‌వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాతంఆల్లో పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో సహాయపడుతున్నాయని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రతి అంగన్‌వాడీకి చేరాలను లక్ష్యంతో పని చేయాలని సూచించారు. జిల్లాలోని రెండు అంగన్‌వాడీ ప్రాజెక్టులకు 394ర్యాక్స్, 334రౌండ్ టేబుల్స్, 334రెక్టాంగిల్ టేబుల్స్, 408మ్యాపులు పంపిణీ చేశామని అన్నారు.

**-ఘనంగా లూయిస్ బ్రెయిలి జన్మదిన వేడుకలు**

లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. లూయిస్ బ్రెయిలీ కంటిచూపు లేని వారికోసం ఎంతో శ్రమపడి టూయిస్ బ్రెయిలీ కనిపెట్టారని అన్నారు. టూయిస్ బ్రెయిలి జీవితంలో చేసిన విశేష సేవలను గుర్తుచేసుకుంటూ అంధుల కోసం తయారు చేసిన బ్రెయిలీ లిపి మహత్తరమైన ఆవిష్కరణ అని ఆయన సేవలను కొనియాడారు.

-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. అంగన్వాడీ నుండే బాల్యం బలోపేతం కావాలని, ఆరోగ్యవంతమైన నవసమాజం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని మీసేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పిల్లలకు బాలమృతం అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పనతో పాటు రంగులు వేయు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, సంక్షేమాధికారి చిన్నయ్య, సిడిపిఓలు అవంతి, ఆర్.రాధిక, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.